గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడిగాపి	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 213 * హైదరాబాదు 14—8—1963 బుధవారం 4 పేజీలు 7 నయాపైసలు

శ్రీ ఎ.కె. సేన్‌పై ప్రధానికి ఆరోపణ పత్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 13: కేంద్ర న్యాయ మంత్రి శ్రీ అశోక్ సేన్ కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాల్లోనిమగ్నుడవుతున్నట్లు ప్రధాని నెహ్రూ దృష్టికి తేబడినట్లు తెలుస్తున్నది. శ్రీ సేన్‌కు సంబంధంఉన్న ఒకకలకత్తా దిన పత్రిక వాదలను పేర్కొంటూ ఎ.ఐ.సి.సి. సమావేశాల సందర్భముగా బెంగాల్ మంత్రులు కాంగ్రెసు వాదులు నెహ్రూకు ఒక లేఖ అందజేశారట ఆ పత్రిక శ్రీ అతుల్యఘోష్‌కు ప్రతికూలంగా ప్రచారం చేస్తున్నదట. దీనిపై కాంగ్రెసు కార్యవర్గ పత్రికలతో సంబంధంఉన్న కాంగ్రెసు వారు తమ పత్రికల్లో కాంగ్రెసు వ్యతిరేక వాదాలు వ్రాయనీయరాదని అభిప్రాయపడిందనీ పలువురు ఆమోదించారుగాని నిర్ణయం తీసుకోబడలేదనీ తెలుస్తున్నది.

పాకిస్థాన్‌తో కాశ్మీర్ చర్చలనాటి ప్రతిపాదనలతో చెల్లవు

మధ్యవర్తిత్వానికి పాక్ షరతులుకూడా ఆమోదయోగ్యం కావని ప్రధాని నెహ్రూ ప్రకటన

రష్యా వైఖరిలో భారత దేశంవైపు మొగ్గు

సరిహద్దువివాదంలో చైనాను దూషిస్తూ ప్రావదాలో తొలిసారిగా వ్యాసాలు

మాస్కో, ఆగస్టు 13

రష్యా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక "ప్రావదా" నేడు బహిరంగంగా తొలిసారి భారత-చైనాసరిహద్దు వివాదంలో ఉద్రిక్తతను పెంచడానికి పూనుకొంటూ సంప్రదింపులద్వారా పరిష్కారానికి నిరాకరిస్తున్నందుకు కమ్యూనిస్టు చైనాను దూషించింది. దీన్నిబట్టి భారత-చైనా వివాదంలో రష్యా తటస్థవిధానములో మార్పువచ్చి ఇప్పుడు రష్యా భారతదేశాన్ని బహిరంగముగా బలపరచదలిచినట్లు అభిజ్ఞులు ఊహిస్తున్నారు.

కమ్యూనిస్టు సమాజ స్థాపకుడు లెనిన్ యుద్ధమే శరణ్యమని చైనా వాదిస్తున్నందుకు అణ్వస్త్ర నిషేధ ఒప్పందంపై సంతకం చేయ నిరాకరించినందుకు క్యూబాసమస్యపై రష్యా వైఖరిని ఖండిస్తున్నందుకు చైనాను ప్రావదాపత్రిక తీవ్రముగా విమర్శిస్తూ చైనా యుద్ధోన్మాదానికి భారత-చైనా వివాదములో చైనా వైఖరిని కూడా ఉదాహరించింది.

కొలంబో ప్రతిపాదనల్ని పూర్తిగా అంగీకరించి, ఇండియాతో చర్చలకు చైనా సంసిద్ధ పడనందున భారతదేశంలోని ప్రగతి నిరోధక వర్గాలు యుద్ధ చర్యల్ని కోరుతూ పాశ్చాత్య రాజ్యాలతో ఇండియా చేయి కలుపుతున్నట్లు ప్రచారం చేయడానికి అవకాశము కల్పించిందని ప్రావదా దూషించింది. ఈ వ్యాసం రెండు దినాల క్రితమే ప్రావదాలో ప్రచురితమైంది. నేడు మరో వ్యాసం ద్వారా చైనా ఉద్రిక్తతను పెంచుతున్నట్లు ప్రావదా అన్నది.

భారత ప్రదర్శనకు పొగడ్త

ప్రావదా పత్రిక చైనాను ఒక చెంప దూషిస్తూ మరోవైపు మూడు వారాలుగా మాస్కోలో నిర్వహించబడుతున్న భారత వాణిజ్య ప్రదర్శనను ప్రశంసించింది. ఇది విజయవంతమైన ప్రదర్శనమనీ మూడువారాల్లో సుమారు 15 లక్షల మంది దీన్ని చూడడానికి వచ్చారనీ ప్రావదా వ్రాసింది. గత వారంనాడు అత్యధికజనం -2 లక్షలమంది-ప్రదర్శనకు వచ్చారు ఒక మైలుపొడవు క్యూలో ప్రజలు నిలిచారు. మాస్కోలో ఇంత గొప్ప ప్రదర్శనం ఎన్నడూ జరుగలేదని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం కూడా ఇంత ప్రభావశీలమైన ప్రదర్శనాన్ని ఏ దేశంలోనూ ఇంతవరకూ నిర్వహించలేదట కూడా.

విమాన ప్రమాదంలో 16 మంది మృతి

లైన్స్, ఆగస్టు 13

గతరాత్రి ఇక్కడ సంభవించిన విక్కర్స్ విమాన ప్రమాదంలో ఇద్దరు పసుగల బాలికమినహా మిగతా 16 మంది మరణించారు. విమానం తునాతునకై తగలబడినట్లు తెలుస్తున్నది. ఇటీవలి బయలుదేరిన మూడు నెల్ల బాలిక పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

మాస్కో ఒప్పందంపై నేడే పాక్ సంతకం

కరాచీ, ఆగస్టు 13

పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 14వ తేదీనాడు-రేపు-మాస్కో అణ్వస్త్ర నిషేధ ఒప్పందంపై పాకిస్థాన్ సంతకం చేస్తుందని నేడు అధికార ప్రకటన వెల్వడింది. లండన్, వాషింగ్‌టన్, మాస్కోల్లోని పాక్ రాయబారులు సంతకాలుంచుతారట.

బొంబాయిలో మరో భవనం కూలి 8 గురి మృతి

బొంబాయి, ఆగస్టు 13

బొంబాయి [దక్షిణ]లో ఈసాయంత్రం ఒక భవనంలోని పనివారి నివాస భాగం కూలి మూడునెలల పసిపాపతో సహా 8 గురు చనిపోయారు. మరో 7గురు గాయపడ్డారు. ఇంకా పలువురు కూలిన భవనం క్రింద కప్పబడి పోయిఉన్నట్లు భావిస్తున్నారు వారిని బైటికి తీసే ప్రయత్నాలు సాగుతున్నాయి.

రాజీనామాకు బెంగాల్ మంత్రుల సంసిద్ధత

కలకత్తా, ఆగస్టు 13

ఎ.ఐ.సి.సి. చరిత్రాత్మక తీర్మానాన్ని అనుసరించి తామంతా పదవులు వదిలి సంస్థకు సేవచేయడానికి సిద్ధంగాఉన్నామంటూ నేడు జరిగిన మంత్రిమండలి సమావేశంలోపశ్చిమబెంగాల్ మంత్రులందరూ తమ రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్‌కు అందజేయడానికి ఉద్యుక్తత వెల్లడించారు.

తర్వాత శ్రీ సేన్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా తాను రాజీనామా చేయడానికి సంసిద్ధత తెలిపియే ఉన్నాననీ తానే రాజీనామా చేయవలసిరాస్తే మొత్తం మంత్రిమండలి అంతా వైదొలగి కొత్త మంత్రిమండలి ఏర్పడాల్సి ఉంటుంది. కనుక విడివిడిగా మంత్రుల రాజీనామా ప్రసక్తి రాదనీ అన్నారు.

చైనాతో ఒప్పందకుదుర్చుకున్నప్పుడే చర్చల్ని ఇండియా ఆపివేసినా ఎవరూ విమర్శించ వలసిన పనిలేకుండేదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

పాకిస్థాన్ స్నేహ సౌభ్రాతృత్వాలను అభినందిస్తూ ఇటీవలి మంత్రుల స్థాయి సమాలోచనల్లో భారత ప్రభుత్వము కాశ్మీరు విషయములోను మరికొన్ని ఇతర అంశాలపట్లనూ ఆమోదించిన రియాయతీలు ఇక ఏమాత్రము చెల్లుబడి కావనీ అవి ఉపసంహరించుకోబడినట్లేనని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు. భారత దేశముపట్ల పాకిస్థాన్ తన అస్తవ్యస్తపు డిమాండ్లను దురుద్దేశాలను మానుకోనంతకాలం పరిష్కారము కుదరడం అసాధ్యమనికూడా ఆయన అన్నారు. స్నేహము కోసము భారత దేశము చూపిన ఔదార్యాన్ని పాక్ ప్రభుత్వము తమ క్లెయిముల్ని విస్తరింప చేయడానికి అవకాశంగా భావించడం సహించబడదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

పాకిస్థాన్‌తో చర్చలు విఫలం చెందినందుకు శ్రీ నెహ్రూ విచారాన్ని వ్యక్తపరిచారు. ఇక పాకిస్థాన్‌తో వివాదాలన్నీ పక్కరించు కోడానికి మరో అనువైన అవకాశంకోసం వేచి ఉండవలసిందేనని కూడా ఆయన అన్నారు.

విఫలమైన చర్చల్లో పాకిస్థాన్‌కు భారతదేశం ఇవ్వజూపిన రియాయతీలేమిటో ప్రధాని ప్రకటనలో పేర్కొనబడలేదు. కాని ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న కాశ్మీర్ ప్రాంతంలోని 33వేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని పాకిస్థాన్ పరం చేయడానికి భారతప్రభుత్వం ఆమోదించినట్లు అభిజ్ఞులు తెలుపుతున్నారు.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వ ప్రతిపాదనను గురించి శ్రీ నెహ్రూ వివరించారు. ఈమధ్యవర్తిత్వ చర్చలు జరుగుతుండే సమయంలో ఇండియాకు సైనిక సహాయం నిలిపివేయాలని పాకిస్థాన్ కావించిన సూచనను ఇండియా ఆమోదించే జాలదన్నారు. పాకిస్థాన్ సూచనలు అసాధ్యమైనవిగా ఆయన పేర్కొన్నారు.

లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ కావించినటువంటి ప్రకటననే రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ కావించారు.

మూడో దేశపు మధ్యవర్తిత్వానికి ఇండియా - పాకిస్థాన్‌లు అంగీకరించాల్సి దిగా గతవారంలో ఉభయదేశాలలోని బిటిష్ అమెరికన్ రాయబారులు ఆ యా ప్రభుత్వాలకు సూచన చేసినట్లు నేటిఉదయం ఇక్కడ తెలియవచ్చింది. కాశ్మీర్ తత్సంబంధ వ్యవహారాలపై మధ్యవర్తిత్వానికి ఇండియా - పాకిస్థాన్‌లు ఒప్పుకోవాలనీ మధ్యవర్తిగా వ్యవహరించేవ్యక్తి ఆరు నెలల్లో తన నివేదికను అందజేయాలనీ కూడా బ్రిటన్ అమెరికాలు తెలిపినట్లు వెల్లడి అవుతున్నది.

కాశ్మీరు పరిష్కారానికి పాక్ మంత్రి జుల్ఫీ భూటో, భారతమంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌లమధ్య 1962 డిసెంబరు నుండి 1963 మే వరకు జరిగిన చర్చల్లో రాజకీయ ప్రాతిపదికపై పరిష్కారానికి పాకిస్థాన్ కావించిన ప్రతిపాదనలు ఆశ్చర్యకరంగా, అసందర్భముగా ఉన్నాయని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు తమ ప్రకటనలో స్పష్టపరిచారు. పాకిస్థాన్ కావించిన ప్రతిపాదనల స్థూలరూపాలు ఇవి; 1. కాశ్మీరులో ప్లెబిసైట్, 2. జమ్ము-కాశ్మీరులలోని చీనాబ్, జీలం, సింధునదీ పరివాహ ప్రదేశాల స్వాధీనం, 3. పూర్తిరాష్ట్రము పాకిస్థాన్ రక్షణాధీనం క్రింద ఉంచాలి, 4. కాశ్మీరు లోయను అంతర్జాతీయాధిపత్యంక్రింద ఉంచడంలేదా విభజించడం, లేదా ద్వంద్వాధిపత్యంలో ఉంచడం

కాశ్మీర్ చర్చలు జరుగుతుండగానే చైనాతో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకొని 2 వేల చదరపుమైళ్ల భారత భూభాగాన్ని చైనాకు దత్తంచేయడం చూస్తే పాకిస్థాన్ ప్రభుత్వం కాశ్మీరు పరిష్కారంపైకన్న చైనా దాడివల్ల ఏర్పడిన పరిస్థితి ఆధారంగా రాజకీయముగా లాభపడాలన్న పన్నాగంతోనే ఉన్నట్లు సష్టపడుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ ఒప్పందంవల్ల ఒక చెప్పరాతి భూభాగంలో కొంత భాగానికి తన ఆధిపత్యాన్ని స్థిరపరచుకుంటూనే మరి తన దేశమాడడానికి పాకిస్థాన్ సిద్ధపడినట్లవుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. అసలు చర్చలకు పూనుకోకపోయినా మరి న్యాయమేఅయ్యేది. కాని అప్పటికే ఒప్పందపట్ల అసమ్మతి తూలించి చర్చలు సాగించాం అని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

ఆచార్యభావే ఒరిస్సాలో ప్రవేశం

నాల్గునెలల పదయాత్రా కార్యక్రమము

బారిపద, ఆగస్టు 13

ఆచార్య వినోబాభావే తన పదయాత్రా పర్యటనపై ఈవేళ ఒరిస్సాలో ప్రవేశించారు.

ఇక్కడికి 25 మైళ్ళ దూరాన ఒరిస్సా బిహార్ల సరిహద్దుగా ఉన్న సువర్ణరేఖా నదితీరాన ఆయనకు ఒరిస్సా డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ పీరేన్ మిశ్రా స్వాగతం చెప్పారు.

1955లో ఒక సారి ఆచార్య భావే రెండు నెలలు ఒరిస్సాలో పర్యటించి లక్షన్నర ఎకరాల భూమి, 800 గ్రామాలు దానముగా సేకరించారు. ఈసారి ఆయన పర్యటన నాల్గు నెలలుంటుందని తెలుస్తున్నది.

బర్మాకమ్యూనిస్టుముఠా ఒకటి చైనావైపు

రంగూన్, ఆగస్టు 13

బర్మాలోని అరణ పతాక కమ్యూనిస్టుపార్టీ నాయకుడు థాకిన్‌సోనేమ్ విలేకరులతో మాట్లాడుతూ సరిహద్దు వివాదంలో తమ పార్టీ చైనాను బలపరుస్తుందన్నాడు. చైనా కమ్యూనిస్టు దేశమనీ కాగా సిద్ధాంతరీత్యా తాము దాన్ని బలపరుస్తామనీ అతడు జవాబిచ్చాడు. అతడు రష్యా విధానాన్ని విమర్శించాడు కూడా.

మాస్కోలోజరిగిన అణ్వస్త్రనిషేధ ఒప్పందాన్నిగురించి అతడు వ్యాఖ్యానించలేదు. బర్మా ప్రభుత్వం దేని ఒప్పందంమీద సంతకంచేయమన్నది.

గౌహతి వద్ద ఘోరమైన పేలుడు ప్రమాదం

పోలీసుఆయుధాల గోదాం ధ్వంసమై 32 మంది మృతి

గౌహతి, ఆగస్టు 13

అస్సాంలో గౌహతికి 9 మైళ్ళ దూరంలోగల గర్భాంగా అనుచోటఉన్న రాష్ట్ర పోలీసు స్టోరేజి బారకాసులలో ఈ సాయంత్రం పేలుడు ప్రమాదం సంభవించి 8 మంది చనిపోయారు.

చనిపోయిన వారిలో 15 గురు కార్మికులు, 6 గురు పోలీసులు, ఒక హవల్దార్, ముగ్గురు డ్రయివర్లు, హోంగార్డ్ 8గురు, ఒక పి.డబ్ల్యు.డి. ఓవర్‌సీర్, మరి ముగ్గురు పి.డబ్ల్యు.డి. ఉద్యోగులు ఉన్నట్లు తొలి అంచనాల వల్ల తెలుస్తున్నది.

సాయంత్రం నాల్గు తర్వాత శకటాల్లో వచ్చిన పేలుడు పదార్థాలు, మందుగుండు, డైనమైట్లు మున్నగునవి స్టోర్స్‌లో పెట్టడానికి దింపుతుండగా ఈ పేలుడు ప్రమాదం జరిగిందనుకుంటున్నారు. అసలు ప్రమాదం యేలా జరిగిందో తెలిపే దుకు ఆ సమయంలో అక్కడ ఉన్నవారెవ్వరూ బ్రతుకలేదని కామరూప్ పోలీస్‌సూపరింటెండెంటు శ్రీ పి.సి. చౌధురా తెలిపారు.

ఈ పేలుడువల్ల స్టోరేజిబారకాసులన్నీ ధ్వంసమయ్యాయి, మూడుశకటాలు, దగ్గర ఉన్నసాయుధగస్తీకుటీరం ఛిన్నాభిన్నమైనాయి. ప్రదేశంలో పొగ, మంటలు తప్ప ఏమీ కనిపించడము లేదట; యీ పేలుడు ప్రదేశం ఒక చదరపు మైలు వరకూ విస్తరించినదనికూడా తెలుస్తున్నది. పెద్ద పెద్ద ఫ్లాష్‌లైట్ల సహాయముతో పరిశీలిస్తే ఫర్లాంగు దూరము వరకూ మొండాలు, తలలు, శరీర భాగాలు ఎగిరి పడినట్లు కనిపించాయి.

మూడు ఆలిండియా సర్వీసుల ఏర్పాటుకు లోకసభ ఆమోదము

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, రోడ్లు, భవనాల విభాగాలకు చెందిన భారత ఇంజినీర్ల సర్వీసు, భారత ఆటవీసర్వీసు భారత వైద్య సర్వీసుల్ని ఏర్పాటు చేసే దుకు సంబంధించిన ఆలిండియా సర్వీసుల సవరణ బిల్లును నేడు లోకసభ ఆమోదించింది. హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ మజన్నవిస్ చర్చకు జవాబిస్తూ భారత విద్యా సర్వీసును కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వము భావిస్తున్నదనీ పథకం రాష్ట్రాల పరిశీలనలో ఉందనీ చెప్పారు. కొత్త సర్వీసుల్లో ఖాళీలు నింపడానికి రాష్ట్రాలనుండి ప్రమోషన్‌లకై 25 నుండి 50 శాతం స్థానాలు కేటాయించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదట.

దేశంలో వస్త్రాలు, వస్త్ర ఉత్పత్తి యంత్రాల నిర్మాణాన్ని గురించిన నాణ్యతను స్థిరపరిచే కమిటీ ఏర్పాటుకు సంబంధించిన ఒక బిల్లుపై నేడు లోకసభలో అసంపూర్తిగా చర్చజరిగింది. అడ్మినిస్ట్రేటివ్ జనరల్ పదవి-బాధ్యతలకు సంబంధించిన ఒక బిల్లు, ప్రత్యేకమైన సహాయతా కార్యక్రమాలకు చెందిన చట్టం సవరణ బిల్లు కూడా నేడు లోకసభలోఆమోదింపబడ్డాయి.

నేడు లోకసభలో 33.90 కోట్ల మేరకు సప్లిమెంటరీ డిమాండ్లుకూడా ఇవేళ పెట్టబడ్డాయి. ఇందులో అదనపు అదాయాల ద్వారా 33.61 కోట్లు చేకూరగా అసలు సమగ్ర నిధిను డి ఖర్చు చేయాల్సింది 29 లక్షలే అవుతుంది. రైల్వేలకుచెందిన 2.50లక్షల మేరకు రెండు డిమాండ్లు కూడా ప్రతిపాదించబడ్డాయి.

ఎగుమతుల నాణ్యతను కంట్రోలు చేసే బిల్లుపై నేడు రాజ్యసభ అసంపూర్తి చర్చ జరిపింది. ఈ బిల్లు ఈవరకే లోకసభలో ఆమోదింపబడి ఉంది.

దబీర్పురా వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం

కార్పొరేషన్ వివరంగా పరిశీలించేందుకు నిర్ణయం: అవినీతిపై తీవ్రచర్చలు

హైదరాబాదు, ఆగస్టు 13

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో నేడు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సభ్యుడు సయ్యద్ సిరాజుద్దీన్ ఎ డోమెంటు ఆస్తులపై పన్ను హెచ్చింపును గురించి తెచ్చిన తీర్మానాన్ని ఆర్గురు కాంగ్రెసు కార్పొరేటర్లు కూడా బలపరిచారు. చివరకు తీర్మానాన్ని ఆ సభ్యుడు ఉపసంహరించుకున్నాడు. నేటి సమావేశంలో కార్పొరేషన్ అవకతవకలు, అవినీతిని గురించి కూడా తీవ్ర చర్చలు జరిగాయి.

నేటి కార్పొరేషన్ సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి అధ్యక్షత వహించారు.

సయ్యద్ సిరాజుద్దీన్ ప్రతిపాదించిన మరో నాల్గు తీర్మానాల్ని కార్పొరేషన్ తోసిపుచ్చింది. అవి సీటి సప్లయి అసంతృప్తి స్థితి, వీధిదీపాలు లేనిపరిస్థితి, కొనుగోలు సహకార సంఘాల ఏర్పాట్లు, ఇంటనగరాలకు ఒకే పోస్టల్ కోడ్ ఏర్పాటును గురించినవి.

దబీర్పురా రైలుస్టేషన్ దిగువకు ఒక అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని గురించిన మరో తీర్మానం సుదీర్ఘ చర్చ అనంతరం మరోసారి చర్చకు వాయిదా వేయబడింది.

దబీర్పురా స్టేషన్‌వద్ద తెవెల్ కాస్సింగ్ గేట్లు తరుచు అరగంటసేపు కూడా మూసిఉంటాయనీ రాకపోకలకు ఇబ్బందిగాఉందనీ కాగా అండర్ బ్రిడ్జిఅవసరమనీ తీర్మానప్రతిపాదకుడు సిరాజుద్దీన్ అన్నాడు. శ్రీ భీష్మదేవ్ (కాం) తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఇది ప్రభుత్వ స్థాయిలో చేపట్టవలసిన అంశమన్నారు. తీర్మానాన్ని ఆమోదించినంత మాత్రాన నిర్మాణానికి కార్పొరేషన్ ఖర్చు భరించాలని ఏమీ లేదని శ్రీ గోస్వామి భావించారు. ఇటువంటి ఇబ్బందే ఉన్నందున నాంపల్లి రైల్వేగేటు విషయం గూడా ఆలోచించాలని శ్రీ బాబూరావు (కాం) కోరారు. కేంద్రప్రభుత్వాధీన విషయాలపై కార్పొరేషన్ పరిశీలించే అధికారం లేదని తాత్కాలిక నాయకుడు శ్రీ జీలానీ (కాం) అన్నారు. సికింద్రాబాద్ లాలాగూడా వద్ద ఓవర్ బిడ్జిని రైల్వేవారు నిర్మించేట్లు కార్పొరేషన్ కృషి చేసి సాధించిందని శ్రీ అల్యయ్య (కాం) ప్రస్తావించారు.

చివరకు ఈ తీర్మానాన్ని పూర్తి వివరాలతో మరోసారి పరిశీలించాలని నిర్ణయించబడింది.

సికింద్రాబాద్ డివిజన్ కార్పొరేషన్ కార్యాలయము ఉంటున్న భవనానికి అదనపుస్థిరీకరణనుగూర్చిన స్థాయీ సంఘ తీర్మానము పై నాజిరుద్దీన్ అహ్మద్ (యు.సి.సి.) మాట్లాడుతూ అవినీతి ఆరోపణలు కావించారు. శ్రీ పంకజనాథ్ ఈ ఆరోపణలను ఖండించేశారు. శ్రీ జీలానీ ప్రతిపక్ష సభ్యుడు ఆరోపణలను ఇదమిత్థముగా పేర్కొనాలని కోరారు. సికింద్రాబాదు డివిజన్ ఆఫీసు భవన నిర్మాణానికి చెందరు నిర్ణయించబడి అకస్మాత్తుగా ఎందుకు మరో కంట్రాక్టరుకు మార్చబడిందో వివరాలు తెలుపాలని, ప్రస్తుత భవనానికి శ్రీ గణపతిశాస్త్రి తోగల అద్దెఖరారునామా వివరాలు తెలుపాలనీ శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి (కాం) కోరారు. నాజిరుద్దీన్ ఈ రెండు వ్యవహారాలూ అనుమానాలకుఆస్కారంగా ఉన్నాయన్నారు. కొన్నాళ్ల క్రితం కార్పొరేషన్ స్టోర్సులోచోరీలు జరిగి కొందరు సస్పెండయినట్లు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ (కాం) ప్రస్తావించారు. అడిషనల్ కమిషనరు శ్రీ ధర్మరాజ్ మాథూర్ జవాబిచ్చిన అనంతరం వివరాలు చర్చించడానికి పూర్తిస్థాయిలో కార్పొరేషన్ సమావేశములో ఉంచాల్సిందిగా శ్రీరామ్మూర్తి నాయుడు (కాం) కోరారు.

ఈ దశలో కార్పొరేషన్ సమావేశం వాయిదా పడింది.

అంగోలా, మొజాంబిక్‌లకు స్వాతంత్ర్యం ఇచ్చేది లేదట

పోర్చుగల్ లేకుండా వాటిఅస్తిత్వమేలేదని డా॥సాలాజార్ ప్రసారం

లిస్బన్, ఆగస్టు 13

అంగోలా కాలనీ పోర్చుగల్ కష్టపడి అభివృద్ధికి తెచ్చిన ప్రాంతమనీ పోర్చుగల్ లేకుండా అంగోలాయ్ ఉండబోదనీ గత రాత్రి పోర్చుగల్ వలస విధానాన్ని ప్రకటిస్తూ ప్రధాని సాలాజార్ దేశవ్యాప్త టెలివిజన్ ప్రసారములో స్పష్టపరిచాడు.

అంగోలాకు స్వాతంత్ర్యం ఇవ్వాలని ఒక ఆందోళన విదేశాల్లో తయారైందిగాని అసలు అంగోలా రాష్ట్రములో ఉన్న జాతీయ చైతన్యము అంగోలా ప్రజా చైతన్యము కాదు పోర్చుగీసు చైతన్యమేనని సాలాజార్ ప్రకటించాడు. అంగోలా, మొజాంబిక్‌లు పోర్చుగల్ భాగాలని అతడు స్పష్టం చేశాడు.

ఆఫ్రికా రాజ్యాలు తమ బెదిరింపులను యుద్ధ చర్యలుగా మార్చినప్పటికీ అంగోలా, మొజాంబిక్‌ల సంరక్షణకు పోర్చుగల్ తన యావచ్ఛక్తిని వినియోగించి ఎదుర్కొంటు దని కూడా సాలాజార్ అన్నాడు. మొజాంబిక్ ప్రాంతం పోర్చుగల్ నుండి విడిపోతే దానికిక చారిత్రిక అస్తిత్వంగాని భౌగోళిక అస్తిత్వంగాని ఉండదన్నారు.

ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘములో ఇటీవలగా పోర్చుగల్‌ను వ్యతిరేకిస్తూ కావించిన ఆఫ్రికా తీర్మానాలకు వెనుక కమ్యూనిస్టు దేశాల బలం కొన్ని పాశ్చాత్య రాజ్యాల బలం ఉండక తప్పింది కాదన్నాడు. ఇంత మాత్రాన పోర్చుగల్ వలస విధానం మారబోదని డా॥ సాలాజార్ ప్రకటించాడు.

అస్సాం, పశ్చిమ బెంగాల్‌లలో బియ్యం కొరత

కొన్నాళ్ళు ఇబ్బందిగా ఉండక తప్పదని లోకసభలో శ్రీ పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

క్రొత్త పంట చేతికి వచ్చే వరకు ఒకటి రెండు నెలల వరకు మన దేశమందు బియ్యం సరఫరాపరిస్థితి కొంత ఇబ్బందికరంగానే ఉండగలదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో తెలిపారు.

బియ్యం ధరల పెరుగుదల గూర్చి అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ పాటిల్, మార్కెట్‌లో బియ్యం ధరల పరిస్థితిపైహెచ్.ఎన్. ముఖర్జీ (కమ్యూ) హేంబారువా (సి.ఎస్.సి.) ప్రశ్నించారు. ధరలునిలకడగా ఉంటాయని ఆహార మంత్రి ఇచ్చిన హామీకి ప్రస్తుత పరిస్థితి విరుద్ధము కాదా? అని ప్రశ్నించారు. హేంబారువా:- ధరల నిలకడగా పెట్టలేని ఆసహాయ స్థితిని మంత్రి వ్యక్తము చేయడంలేదా?.

అనుబంధ ప్రశ్నల ద్వారా ధరల నిలకడగా ఉంచలేని స్థితిని చర్చించడానికి వీలులేదని స్పీకర్ తెలిపారు.

అస్సాం, పశ్చిమబెంగాల్ మరియు ఆ రాష్ట్రాల పరిసర ప్రాంతాలలో బియ్యంకొరత అధికంగా ఉన్నదటూ పి.సి. బారువా మరో 26 మంది సభ్యులు ప్రశ్నను వేశారు. ఈ ప్రశ్నకు పార్లమెంటరీ కార్యదర్శి ఎ.ఎస్. పిండే సమాధానమిస్తూ 1962-63 పంట కాలంలో ఈ రాష్ట్రాలలో దిగుబడి తగ్గటంవల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రాష్ట్రాలలో ఆహార పరిస్థితిని మెరుగు పరచడానికి ఎక్కువగా సరఫరా ధాన్యపు దుకాణాలు తెరువబడుతున్నాయని వివరించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 13

లోకసభలో వ్యవసాయమంత్రి డా॥ రాంసుభాసింగ్ ఫెర్టిలైజర్ల ధరలు పెంచే యోచనలేదనీ ఫెర్టిలైజరు మార్కెటింగ్ కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదనీ అన్నారు.

మరో ప్రశ్నకు హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ హజర్నవిస్ జవాబిస్తూ ఒక పెద్ద వార్తా పత్రికా సంస్థపై దర్యాప్తు సాగుతున్నదనీ అది ఇంకా పక్వస్థితిలో పడనందున ఆ సంస్థపేరు వెల్లడించ జాలమనీ అన్నారు.

శ్రీ అరవింద సొసైటి

(హైద్రాబాద్ శాఖ)

అగస్టు 15వ తేదీన

రవీంద్రభారతిలో సా.5గం.

సమావేశం జరుగును.

చేప్ రికార్డు చేయబడిన

శ్రీమాత యొక్క వాక్కుల

వినిపింపబడును.

శ్రీ అరవిందాశ్రమంపై

చలన చిత్రం (రంగులు)

చూపించబడును.

అందరు దయ చేయగల

శ్రీ ఎం. ఆర్. మాసానీ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

పార్లమెంటులోని స్వతంత్ర పార్టీ సభ్యులు తమధ్య రాజ్‌కోట్ నియోజక వర్గంలో నెగ్గిన ఎం. ఆర్. మాసానీని ఉపనాయకునిగా ఎన్నుకున్నారు. ఈ పార్టీ నాయకులు ఎన్. జి. రంగా, రాజ్యసభలో ఈ పార్టీ నాయకులు దయాభాయి పటేల్, ఉపనాయకులు ఎం. రత్నస్వామి.

సోవియట్ యూనియన్‌లో శిక్షలు

మాస్కో, ఆగస్టు 18

మహిళలు తొడుగుకునే 6250 స్వెట్టర్లు దొంగిలించి అమ్ముకున్నందుకు ఒక ఫ్యాక్టరీ లీగల్ అడ్వాంటెంట్ మరో ఇద్దరికి కాల్చి చంపవలసినదిగా మరణ దండన విధించడం జరిగింది.

28 లంచాలు తీసుకునే దోపిడి దారులను విచారించి పాడెస్సా కోర్టు శిక్షల వేసింది. వీరిలో ముగ్గురికి 15 సంవత్సరాల జైలు శిక్ష వేయబడినది. ఈ నిందితుల ఇండ్లలో లభించిన 35 వేల స్టెర్లింగ్ బంగారాన్ని వెండిని పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.

పశ్చిమ నేపాల్‌లో 3 గ్రామాలు ధ్వంసం

150 మంది మృతి

కాట్మాండు, ఆగస్టు 13

పశ్చిమ నేపాల్‌లో పర్వత భాగం కూలివడటంవల్ల 150 మంది చనిపోయారని మూడు గ్రామాలు తుడిచిపెట్టుకొని పోయాయని నేపాల్ హోంమంత్రి భాగ్దా బహద్దూరు సింగు తెలిపారు.

గత శనివారంరాత్రి ఈ సంఘటన జరిగి 31 ఇండ్లు ఈ రాళ్ళ కుప్పక్రింద అణగిపోయాయి. వానిలో నివసిస్తున్న 150 మంది చనిపోయారు.

.....

పాకిస్తాన్‌కు చైనా పౌరవిమానయాన ప్రతినిధివర్గం

పెకింగ్, ఆగస్టు 13

చైనా పౌరవిమానయాన డిప్యూటీ డైరెక్టరు షెన్‌టు నాయకత్వంలో కమ్యూనిస్టు చైనా పౌర విమానయాన ప్రతినిధివర్గము నిన్న పాకిస్తాన్‌కు వెళ్ళింది. పాకిస్తాన్ ప్రభుత్వ ఆహ్వానంపై ఈ ప్రతినిధి వర్గం ఆ దేశాన్ని సందర్శిస్తున్నది.

.....

105 సంవత్సరాల వృద్ధుడు మృతి

దర్భన్, ఆగస్టు 13

దాదాపు నూరు సంవత్సరాలకితం ఇక్కడ స్థిరపడి పోయిన పోకప్పసింహాద్రినాయుడు 105 సంవత్సరాల వయస్సులో నేడు ఇక్కడ చనిపోయారు. వీరికి 7గురు కుమారులు 9 మంది కూతుళ్ళు74మందిమనుమలు, మునుమరాండ్రు 34 మంది మునిమనుమలు ముసుమరాండ్రు ఉన్నారు

20 వ వారం
బ్లాక్ & సిల్క్
లలితా కళాభారతి వారి
లవకుశ
సంగీత దర్శకులు
ఎస్. రాజేశ్వరరావు
దర్శకత్వం
పి. పుల్లయ్య, సి. యస్. రావు
ఏ. సి. యస్. వెంకటరెడ్డి, నిపుణయ్య, సి. యస్. రావు
ప్రతిరోజు 3 ఆటలు
2 గం 6 గం 9.45 గం
55

16 వ సంయుక్త వారం
టూనీవాకర్స్:
కాన్ అప్నా కాన్ పరాయ
తా: వహీదా రెహమాన్, జానీవాకర్, విజై కుమార్, నిరూపరాయ్, పద్మా నసీర్, దారాగర్ సింగ్.
లిబర్టీ- హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
ప్రకాష్- హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30.
మరియు
శ్రీసాయ్ టాకీస్ శారద
లాలాగూడ నాందేడ్
—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

లోకకృత్ నం॥ శ్రావణ బ॥ దశమి
సా 3-40 రోహిణి వ 11-18
సా వ 4-35 మె: 6-7 వరకు
(శాలివాహన శకము: 28-5-1885)
14-8-1968 బుధ వారము

"జనన జరా మృత్యు భయంబున యోగ సమేత సాంఖ్యముం దిరముగ నూఁదినయతులు నిర్మమత్వంబునఁ బడయుదురప్పదంబు పొందచలముగన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
14 ఆగస్టు 1968
బుధ వారము

పదకర్త క్షేత్రయ్య త్రిశతాబ్ద్యుత్సవాలు

—(o)—

ప్రఖ్యాత పదకర్త, వినుతి కెక్కిన వాగ్గేయకారుడు క్షేత్రయ్య త్రిశతాబ్ద్యుత్సవాలు యీ సంవత్సరము వైభవోపేతముగా జరుగుచున్నవి. తెలుగు దేశములోనే గాక క్షేత్రయ్య పదకవితలలోని మధుర రసాలను గోరిలిన వెలుపలి రాష్ట్రాలలోను త్రిశతాబ్ద్యుత్సవాలు జరుగుచుండుట ముదావహమైన విషయము. ఈనెల పదకొండవ తేదీ నుండి పదిహేడవ తేదీవరకు అఖిలభారత స్థాయిలో దాదాపుగా అన్ని రాష్ట్రాలలోను ప్రత్యేకించి దక్షిణ భారత రాష్ట్రాలలో ఆకాశవాణి కేంద్రాలవారు విశేష కార్యక్రమాలను రూపొందించి క్షేత్రయ్య త్రిశతాబ్ద్యుత్సవాలను సముచితముగానిర్వహించుచున్నారు.అఖిలభారతస్థాయిలో క్షేత్రయ్య ఉత్సవాల ఆకాశవాణి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ప్రారంభోత్సవము జరుపుట మరింత సందర్భోచితముగా, సముచితముగా నున్నదని చెప్పవలెను. ఒకవంక భారత జాతికి యెదురైన ఉపద్రవమును, వైనా దుష్ప్రచారమును అహర్నిశలు యెదుర్కొనవలసివచ్చుచున్నప్పటికిని మరొక వంక జాతీయ ప్రాధాన్యత కలిగిన సంగీత, సాహిత్య తదితర కార్యక్రమాను కేంద్ర ప్రసార శాఖ అశ్రద్ధ చేయకపోవుట ప్రశంసనీయము అని చెప్పక తప్పదు. దక్షిణ భారత దేశపు మరొక సంగీతజ్ఞుడు స్వాతి తిరునాళ్ సంస్మరణోత్సవాలను జరుపుకొని సంవత్సరము గూడ నిండలేదు; యింతలోనే సంగీత, సాహిత్యములను సమభాగములుగా తన పదములలో ఫలింపజేసిన క్షేత్రయ్య ఉత్సవాలను జరుపుకొను చున్నాము.

క్షేత్రయ్య పదిహేడవ శతాబ్దమునందు తెలుగుదేశములోని మువ్వ గ్రామమునందు జన్మించినాడు; మోహన మూర్తియైన మువ్వ గోపాలుడు క్షేత్రజ్ఞుని కష్టదైవము. "మువ్వ గోపాల" ముద్రతో నే నాలుగువేల శృంగార పదములను క్షేత్రయ్య రచియించినాడు. మారుమూల మువ్వగ్రామములో పుట్టినప్పటికిని తన సంగీత, సాహిత్య ప్రతిభతో క్షేత్రయ్య తంజావూరు, మధుర, గోలకొండ రాజుల మెప్పులను పొందినాడు; సన్మానము లందినాడు. క్షేత్రయ్య ప్రధానముగా శృంగార కవి; శృంగార రస పోషణమున క్షేత్రయ్యకు ప్రత్యేకత, విశిష్టతలున్నవి. నాయకీ నాయకుల హృదయ స్పందనలు క్షేత్రయ్య పదాలలో మధురముగధ్వనించుచుండును. మూడునూర్లసంవత్సరాల క్రిందట అనగా క్షేత్రయ్య నివాస కాలమున యింకను పాశ్చాత్య సంస్కృతీ ప్రభావము మన సమాజము మీదికి ప్రసరించలేదు; ఆనాటి సామాజిక పరిస్థితులు విశేషించి తంజావూరు సంస్థానపు శృంగార వాతావరణము క్షేత్రయ్య పదాలలో ప్రతిబింబించుచున్నది; సమకాలిక జీవనములోని శృంగార ప్రియత్వము, రసికత, విలాస క్రీడల విశృంఖలత్వము, సౌందర్యాపేక్ష క్షేత్రయ్య పదాలలో విలక్షణముగా ప్రత్యక్షమగుచుండునని చెప్పవలెను.

సంగీతము, సాహిత్యము,అభినయము మూడును క్షేత్రయ్య పదములయందు ముప్పిరిగొనియున్నవి. తెలుగు మాతృభాషగాని ప్రాంతముల యందును క్షేత్రయ్య పదములు గౌరవమును పొందుటకు కారణము ఆ పదాలలోని సంగీత, అభినయ ప్రాశస్త్యములేననిచెప్పవచ్చును. క్షేత్రయ్య పదాలలో సజీవమైన తెలుగు భాష నుడికారపు సొంపుతో, పదలాలిత్యముతో తొణికిసలాడుచున్నది. వివిధ శృంగార నాయికల చిత్తవృత్తుల ప్రదర్శనలో క్షేత్రయ్య అద్వితీయమైన నేర్పును ప్రదర్శించినాడు. శృంగారరసమును తీరు తీరుల వైవిధ్యముతో తీర్చిదిద్ది, ఇన్ని రకముల శృంగార నాయికలను ఇంత నిపుణముగా చిత్రించిన పదకర్త తెలుగు భాషలో మరొకరు లేరని సాహిత్య విమర్శకుల అభిప్రాయము. క్షేత్రయ్య చిత్రించిన నాయికలు నెరజాణలు; సరస సంభాషణముల దు, చమత్కార ప్రసంగములందు ఆరితేరిన ప్రౌఢలు, అలరించెడి శృంగార మూర్తులు ఆయన పదాలలోని నాయికలు. సంగీత, సాహిత్యములయందు యింతటి ప్రత్యేకతను ప్రదర్శించిన క్షేత్రయ్య సంస్మరణోత్సవాలు తెలుగు ప్రజలకు ముదావహమైనట్టివి.ఆకాశవాణి కార్యక్రమాలే గాక ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ వంటిసంస్థలుసైతము క్షేత్రయ్య ఉత్సవాలను నిర్వహించుచున్నవి. ఈ ఉత్సవాలు విజయవంతము కాగలవని క్షేత్రయ్య సంగీతము, సాహిత్యము మరింత ప్రశస్తిని పొందగలదని ఆశించుచున్నాము.

.....

రాజ్యసభ నాయకుడుగా శ్రీ వై. బి. చ్యవన్

న్యూఢిల్లీ, ఆగస్టు 13

మాజీ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం స్థానే రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ రాజ్యసభ నాయకుని స్థానాన్ని ఆక్రమించారు.

మద్రాస్ పాండిచేరిల నుండి రాజ్యసభకు ఎన్నికయిన టి. చంగల్వరాయన్. పి. అబ్రాహం నేడు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారము చేశారు.

.....

దూద్‌బావులీ యువజన సంఘ ఎన్నికలు

హైదరాబాదు, ఆగస్టు 18

యువజనసమితి దూద్‌బవులీ కార్యనిర్వాహకవర్గానికి ఈ క్రిందివారుఎన్నికైనారు:

అధ్యక్షులు శ్రీయుతులు సదానందం:ఉపాధ్యక్షులు జి.మధుసూదన్; కార్యదర్శి కె. రామూర్తి,ఉపకార్యదర్శి జి. త్రైనారాయణ: కోశాధికారి ఎస్. నాగభూషణం.

ఐదారు రాష్ట్రాలలో క్రొత్తమంత్రి వర్గాలు

ఈ మాసాంతంలోగా ఏర్పడే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 18

కాంగ్రెసుసంస్థ వ్యవహారాల చూడటానికై అధికారంలోగల నలుగురు ముఖ్యమంత్రుల రాజీనామాల ప్రధాని నెహ్రూ కోరవచ్చని భావింపబడుతున్నది. పదవినుండివైదొలగ గలవారిలో కామరాజ్ నాడార్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి పేర్లు వినబడుతున్నాయి.

ముఖ్యమంత్రులు వైదొలగ గల రాష్ట్రాలలోని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలు తమ క్రొత్త నాయకుల ఎన్నుకోవడములో పలాంటి నిర్బంధం ఉండబోదు. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలు స్వేచ్ఛగా తమ నాయకుల ఎన్నుకుంటవి. హైకమాండ్ ఈ సందర్భముగా ఎట్టి ఆదేశాల ఇవ్వలేదు. కామరాజ్ ప్రతిపాదించిన ఈ పథకం వల్ల కాంగ్రెసు సంస్థ నిస్సందేహంగా బాగు పడగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అభిప్రాయ పడినారు.

ఆగస్టు 19న ఢిల్లీలో జరిగే కాంగ్రెసు కార్యవర్గసమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హాజరు కానున్నారు. ఆ సమావేశములో కామరాజ్ ప్రతిపాదన అనుగుణముగాతీసుకొనే చర్యలు తెలిపోతాయి. అధికారము కన్నా కాంగ్రెసు సంస్థ గొప్పదని కాంగ్రెసుసంస్థఉంటేనే ఎవరైనా పదవులలో ఉండటము సాధ్యమని కాంగ్రెసు నాయకులు అభిప్రాయపడుతున్నారు. సమర్థులైనవారు పదవులనుండి వైదొలగి కాంగ్రెసు సంస్థ పనుల చేపట్టితేనే సంస్థబాగుపడుతుంది.

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపచేయడానికి దాదాపు 40 నుంచి 50 మంది కాంగ్రెసు అగ్రనాయకులు సంస్థ సేవకై అంకితము కావాలని కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి పేర్కొన్నారు. వీరు కామరాజ్ ప్రతిపాదనను సమర్థించారు.

ఈ మాసాంతములోగా ఐదు ఆరు రాష్ట్రాలలో క్రొత్త మంత్రిమండలులు ఏర్పడటము ఖాయము. మద్రాసు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లలో ముఖ్యమంత్రులు అధికారమునుండి తప్పుకోవచ్చని తలచబడుతున్నది. ఒక్క ముఖ్యమంత్రులేకాక కేంద్రములోని మంత్రులుగూడా ప్రధాని నెహ్రూకు తమ రాజీనామాల అందచేశారు.

—.—

యమునానదిలో లాంచి మునక

40 మంది చనిపోయినటుల అనధికారిక వార్తలు

ఢాకా, ఆగస్టు 18

150మంది ప్రయాణీకులుగల స్టీమ్ లాంచి ఇక్కడికి వందమైళ్ళ దూరములోగల సెరాజ్‌గంజ్‌వద్ద యమునా నదిలో మునిగిపోవడముతో కనీసము 40 మంది చనిపోయారని తలచబడుతున్నది. నీరాలాళ్య బుర్జిగంగా నదులుగూడా ఒడ్డులో రిని ప్రవహిస్తున్నాయి. నారాయణగంజ ఢాకా పరిసరాలలో వల్లపు ప్రాంతాలు వరదనీటివల్ల చాలా జలమయమై వేలాది మంది నిరాశ్రయులైనారు.

—.—

వెనుకబడిన తరగతుల సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 18

వెనుకబడిన తరగతుల నాయకుల కార్యకర్తల సమావేశం ఆగస్టు 20 వాడు సాయంత్రం 5గంటలకు "సేవా సదన్"లో జరుగుతుంది. క్రొత్త కార్యవర్గం ఏర్పాటు గురించి, 17వ రాజ్యాంగ సవరణ బిల్లు గురించి, కమ్యూనల్ జి. ఓ. పై సంజీవరెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ఈ సమావేశం చర్చిస్తుంది.

—.—

గూడ్సు బండి ప్రమాదములో ముగ్గురి మృతి

కలకత్తా, ఆగస్టు 18

తూర్పురైల్వేపై ఇక్కడికి 18కిలోమీటర్ల దూరములో మధ్యమ్‌గ్రామ్ స్టేషన్‌వద్ద ఒక ఇనుకదిబ్బకు గూడ్సు బండి ఢీకొని ఇంజన్‌లో ఉన్న ముగ్గురు మరణించారు.

ఈ సంఘటన కారణముగా రెండు స్థానిక రైళ్ళు రద్దు చేయబడినవి. మరో ఆరు రైళ్ల రాకపోకలకు ఆలస్యము జరిగింది.

విమానంకూలి 8 మంది మృతి

ప్యారిస్, ఆగస్టు 18

ఫ్రెంచి ఎయిర్‌లైన్స్ కంపెనీ వైకౌంట్ విమానం ఒక్కటి లయోన్సువద్ద కూలివడటమువల్ల 8 మంది చనిపోయారు, మరో 8 మందికి గాయాలు తగిలాయి.

ఈ విమానంలో 12 మంది ప్రయాణీకులు నలుగురు వైమానిక సిబ్బంది ఉన్నారు. ఈ విమానము వెళ్ళి ఒక ఇంటిమీద పడిందట.

.....

మాచర్ల చేనేతసహకార మహాసభ

మాచర్ల, ఆగస్టు 18

చేనేత సహకార సంఘ మాచర్ల వార్షిక మహాసభ సంఘ కార్యాలయ ఆవరణలో సంఘఅధ్యక్షులు శ్రీయుత హజరత్ సాహెబ్ అధ్యక్షతన మరియు హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ మేనేజరు శ్రీ పండిత్ మహేందర్‌కరు అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభలోపురప్రముఖులు గ్రామాధికారులు, సంఘ సభ్యులు 71 మంది పాల్గొన్నారు.

సహకార పతాకారోహణ శ్రీయుత పండిత్ మహేందర్‌కరుచే జరిగినది.

నేప్పుమెన్ ఎం.రామిరెడ్డి జాతీయ గేయము పాడారు. అనంతరము మహాసభ శ్రీ ప్యాటిగౌడు ఆదెన్న పంచాయతి గ్రామఅధ్యక్షులు ప్రారంభించారు.

కార్యదర్శి శ్రీ నీలి నాగయ్య 1962-63 సంవత్సరము అడావ పట్టికలు నివేదిక చదివి వినిపించగా ఏకగ్రీవముగా అంగీకరించ బడ్డది.

1963-64 సంవత్సరము అంచనా బడ్జెట్ ఆమోదము పొందనైనది. ముఖ్య తీర్మానములు చేయనైనది. తర్వాత నూతన ఎన్నికలు యీ క్రింది విధముగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డవి.

అధ్యక్షులు శ్రీ హజరత్ సాహెబ్ ఉపాధ్యక్షులు శ్రీ పట్నం ఉశేన్ సాహెబ్ కోశాధికారి, శ్రీ ప్యాటి గౌడ్ ఆదెన్న, కార్యదర్శి శ్రీ నీలి నాగయ్య, సభ్యుడు శ్రీ కె. యమునప్ప శ్రీ మైలె చిన్న గౌరన్న శ్రీ యం.ఏ. కరీం సాహెబ్ శ్రీ కోటురు యంకప్ప, శ్రీ తడ్కె లక్ష్మన్న, శ్రీ ఆరిగిద్ద జోమ్ లక్ష్మన్న, శ్రీ నాగేళ్ళ యల్లప్ప ఎన్నికైనారు.

శ్రీ నీలి నాగయ్య ధన్యవాదములతో సభా కార్యక్రమము సమాప్తి అయినది. తర్వాత విందు జరిగినది. శ్రీ వీరయ్య గుప్త హరిదాసు చేరాత్రికి హరికథ చెప్పించినారు.

.....—

ఐదుగురు పార్లమెంటు సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఆచార్య కృపలానీ డా॥ రామ్ మనోహర్ లోహియా, ఎం. ఆర్. మాసానీలతోసహా ఐదుగురు క్రొత్త సభ్యులు నేడు లోకసభలో హర్షధ్వానాల మధ్య ప్రమాణ స్వీకారము చేశారు.

మిగతా ఇద్దరు సభ్యుల పేర్లు శ్రీమతి శ్యామ్ కుమారి దేవి (కాంగ్రా) రాజ్‌దేవ్ సింగ్ (కాం) ఈ ఐదుగురిని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణ సిన్హా సభకు పరిచయము చేశారు.

.....

దోమకొండలో మజ్దూర్ నాయకుల దుశ్చర్య

(గోలకొండ పత్రిక విలేఖరి)

కామారెడ్డి, ఆగస్టు 18

ఈనుధ్య దోమకొండకు చెందిన మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ సీతారాం, నల్గురు కార్మిక నాయకులతో వెళ్ళి దోమకొండలోని శ్రీ బన్సీలాల్ పటేలు ఫ్యాక్టరీలో పీడీలు చేయు కార్మికులను బలవంతముగా తీసుకవెళ్ళి ఒక సమావేశము ఏర్పాటు చేసినారు. తదుపరి ఊరేగింపుతో బయలుదేరి శ్రీ బన్సీలాల్ ఇంటిలో బుర్దా, పేడా చల్లినారని మజ్దూర్ సంఘ నాయకుల దుశ్చర్యలను జిల్లా అధికారులకు తెలియజేయబడినవని నిజామాబాద్ బీడి మర్చంట్స్ అండ్ తంబాకు అసోసియేషన్ కార్యదర్శి తెలియజేస్తున్నారు. కామారెడ్డి తాలూకాలోని దోమకొండకు చెందిన శ్రీ బన్సీలాల్ పటేలు నిజామాబాద్ బీడి మాన్యుఫ్యాక్చర్స్ అండ్ తంబాకు మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులని తెలిసినది.

కృపలానీ ప్రతిపాదనకు లోకసభ సమ్మతి

వచ్చేవారం చర్చకు పెట్టే నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ప్రస్తుత కేంద్ర మంత్రి మండలిపై విశ్వాస రాహిత్యాన్ని ప్రకటించే ఆచార్య జె. బి. కృపలానీ తీర్మానాన్ని వచ్చే వారం లోకసభ చర్చిస్తుంది. ఈ తీర్మానాన్ని మొత్తం 72 మంది సభ్యులు బలపరిచారు.

ప్రభుత్వంతో సంప్రదించిన మీదట ఈ తీర్మానాన్ని ఎప్పుడు చర్చకు పెట్టేది తాము నిర్ణయింప గలమని లోకసభస్పీకరు కొలుత ప్రకటించారు.

ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ప్రకటించేందుకు కమ్యూనిస్టులు ప్రతిపాదించిన తీర్మానానికి తగు సంఖ్యలో పార్లమెంటు సభ్యుల మద్దతు లభించనందున అది చర్చకు అనుమతించ బడలేదు.

ఆచార్య కృపలానీ ప్రతిపాదిస్తున్న ఈ విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ఇండిపెండెంట్లతో సహా కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సభ్యులందరూ బలపరుస్తున్నారు. పార్లమెంటు నిబంధనల ప్రకారం కమ్యూనిస్టుల అవిశ్వాస తీర్మానం చర్చకు అర్హతను సంపాదించడానికి పదిహేనుగురి మద్దతు తక్కువగా ఉన్నది.

—....

శ్రీ అల్లూరి ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరం

హైదరాబాద్, ఆగస్టు 18

ఏ. ఐ. సి. సి. మాజీ ప్రధానకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మాజీ పి డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు తీవ్రంగా అస్వస్థులై ఉన్నారు.

కొద్ది రోజుల క్రితం శ్రీ రాజు ఉస్మానియా ఆసరల్ ఆసుపత్రిలో చేర్చబడ్డారు. గతరాత్రి ఆయన పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించింది. నేటి మధ్యాహ్నంవరకు పరిస్థితి ఏమీ మెరుగు కాలేదు.

ఆయన శరీరానికి రక్తం ఎక్కిస్తున్నారు. శక్తికొలది ప్రయత్నిస్తున్నామనీ, అయినప్పటికీ ఆయన పరిస్థితి తీవ్రముగానే ఉన్నదనీ డాక్టర్లు చెప్పారు.

శ్రీ రాజును చూడడానికి ఎవరికీ అనుమతి ఇవ్వడంలేదు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, ఇతర కాంగ్రెసు నాయకులు నేడు ఆసుపత్రికి వెళ్ళి శ్రీ అల్లూరిని చూసివచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడు ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన వెంటనే ఉస్మానియా ఆసుపత్రికివెళ్ళి శ్రీఅల్లూరిని పరామర్శించారు.

ముఖ్యమంత్రుల రాజీనామాల పై ప్రధాని నిర్ణయం

ఆగస్టు 20 వరకు తథ్యం

మద్రాస్, ఆగస్టు 13

ఆగస్టు 10వతేదీన కాంగ్రెస్ వర్కింగు కమిటీ సమావేశానంతరం తమకు రాజీనామాల అందచేసిన రాష్ట్రాల ముఖ్యమంత్రులలో ఎవరి రాజీనామాల అంగీకరించి పార్టీసేవకై వారిని వదలాలో ప్రధాని నెహ్రూ ఈనెల 20 వ తేదీన నిర్ణయించగలరు.

మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ నిన్న ఈ సమాచారాన్ని తెలిపారు. పార్టీ సేవకై తమ కాలాన్ని వినియోగించనున్న నాయకులస్థానేరాష్ట్రాల ముఖ్యమంత్రులుగా ఎవరు ఎన్నుకొనబడాలో ఆ తేదీవరకు నిర్ణయమవుతుంది.

—....

ఉస్మానియా ఆర్ట్సు-కామర్స్ కాలేజీ ఎన్నికలు

హైదరాబాదు, ఆగస్టు 18

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సు మరియు కామర్స్ కళాశాల వివిధ సంఘాలకు ఈ క్రిందివారు ఎన్నికయినారు:

మేన్ యూనియన్ ప్రెసిడెంట్ జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె. ప్రభాకర్ రావు. ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి గణపతిరావు, ఆర్ట్సు అసోసియేషన్ ప్రెసిడెంట్ వేదాశ్రీ, కార్యదర్శి కె. నరసింహారావు, కామర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. రాములు, కార్యదర్శి కృష్ణయ్యగుప్త.

లేఖావళి

మహబూబ్‌నగర్‌లో విద్యుచ్ఛక్తి ఇబ్బంది

మహబూబ్‌నగర్‌లో కరంటు ఆగిపోవడం పరిపాటి అయిపోయినది. ఉదయము నుండి సాయంత్రం వరకు కనీసము పది, పదిహేను సార్లు ఆగిపోతుంటుంది. అధికారులు ఈ లోపాన్ని నివారించడం లేదు. వారులు అలక్ష్యానికి గురి అవుతున్నారు. కావున పై అధికారులు తగు చర్య తీసుకొని పై లోపాన్ని సరిదిద్ది ప్రజలకు తగు సౌకర్యం కలుగజేస్తారని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇట్లు
డా॥ ఎస్. బాలప్ప
మహబూబ్‌నగర్

పునరుద్ధరణకు విజ్ఞప్తి

(గోలకొండ పత్రిక విలేఖరి)

మద్రాసు, ఆగస్టు 13

ప్రతిసంవత్సరంవలెనే ఈసారికూడా శ్రావణమాసారంభంలో స్థానిక భక్తరాయుని ఆంజనేయస్వామి ఆలయ ఆధ్వర్యాన సస్త్రహారము, సంతర్ధారాధిపేకం. గోపాలకులకు నుతియ అన్నదానం వైభవోపేతంగా జరిగినవి.

ఈ ఆలయం గ్రామానికి కొంత దూరంలో ఉన్నను వందల సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడము ఈ ఆంజనేయస్వామి మహిమయే అని విశ్వాసంకలదు.

ఆలయపు ప్రక్కనే జీర్ణావస్థలో ఉన్న ధర్మశాలను పునరుద్ధరించడానికయి శ్రీ సువర్ణలక్ష్మయ్య అధ్యక్షతన ఒక సంఘము ఏర్పడింది. అందువల్ల రాలాకాలంనుండి స్వామి దర్శనానికి వచ్చు యాత్రికులకు ఆశ్రయం కల్పిస్తున్న ఈ ధర్మశాల జీర్ణోద్ధరణకు, ధర్మాభిమానులు ఇతోధికంగా విరాళాలిచ్చి తోడ్పడాలనీ ఈ ధర్మశాల పునరుద్ధరణ సంఘ కార్యదర్శి శ్రీ దొంతుల రాజయ్య విజ్ఞప్తి చేయుచున్నారు.

భారత దేశానిది సర్వదా శాంతి విధానమే

ఆఫ్రికా రాజ్యాలపట్ల ఇండియా స్నేహ సుహృద్భావాలు ఎప్పటికీ ఉంటాయని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దేశరక్షణకై యుద్ధ సన్నాహాల వంటి చర్యలకు తలపడవలసివచ్చినా ప్రాతివదికమైన మన శాంతి విధానం మారబోదని ప్రధాని నెహ్రూ ఇక్కడ తెలిపారు.

మనం ఎప్పుడూ మన సమస్యలను, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికే ప్రయత్నిస్తాము. ఈ పద్ధతే ఉత్తమమైనది అని ప్రధాని అన్నారు.

సోమాలియా రిపబ్లిక్‌కు ప్రధానికి ఇచ్చిన విందులో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ భారతదేశం సర్వదా ఆఫ్రికా రాజ్యాలతో సహకరిస్తూ ఉండగలదన్నారు. ఆఫ్రికాలో కల్గిన రాజకీయ చైతన్యాన్ని ప్రస్తావిస్తూ ఈ ఇరువదవ శతాబ్దంలో ఇది గొప్ప సంఘటన అని ఆఫ్రికా ప్రజల స్వాతంత్ర్యాన్ని భారతదేశం ఆహ్వానిస్తుందని అన్నారు.

ప్రధాని ఇండియా - సోమాలియా రిపబ్లిక్‌కుల మధ్యగల స్నేహ సంబంధాల ప్రస్తావించారు.

సోమాలియా ప్రధాని మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యము ఇతర ఆసియా దేశాలు స్వాతంత్ర్యము పొందడంవల్లనే ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్యం ఉద్యమము బలపడి ఈ దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందగల్గాయని అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలు నిరవధికంగా వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశులో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఎన్నికలు కాల నిర్ణయము లేకుండా వాయిదా వేయబడినవి.

ముఖ్యమంత్రి ఈ సమాచారాన్ని ధ్రువపరుస్తూ వేలాది కాంగ్రెసు వారల సభ్యత్వాన్ని ఎవరో ఒకరు రద్దుచేసిన తర్వాత ఈ ఎన్నికలు జరుగడము ఎలా సాధ్యమవుతుంది అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల సరిచూడటానికి నియోగింపబడిన కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి గూడా కొన్ని వేలమంది కాంగ్రెసు వారుల సభ్యత్వాలు రద్దుచేయబడటంపై ఆశ్చర్యాన్ని ప్రకటించారని తెలిపారు ముఖ్యమంత్రి.

నిన్న ఉదయం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆర్థికమంత్రి బ్రహ్మానంద రెడ్డి ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. ఎ.ఐ.సి.సి. ప్రతినిధి శ్రీ బన్సీలాల్ నియామకం శ్రీ శాస్త్రిని సంప్రదించిన మీదట జరుగలేదని అందువల్ల ఆతను రద్దువరచిన సభ్యత్వాలన్ని తిరిగి పునరుద్ధరింపబడుతాయనడంలో సందేహం లేదని రాష్ట్ర ఆర్థికమంత్రి సూచించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెసు కమిటి క్రొత్తసభ్యుల ఎన్నిక జరిగే వరకు ఉంటుందని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఢిల్లీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఈ నెల 16 నుండి జరుగవలసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలు వాయిదా వేయబడినవని ఈ ఎన్నికల వ్యవహారంలో శ్రద్ధ తీసుకొనవలసినదిగా కేంద్రరక్షణమంత్రి శ్రీ వై.బి. చ్యవన్ కోరబడినారని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి జగన్నాథరావు చంద్రకి తెలిపారు. నిన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ఉభయవర్గాల వారు లాల్ బహద్దర్ శాస్త్రిని కలసిన తర్వాత ఈ నిర్ణయం తీసుకొనబడింది.

—....

ప్రభుత్వ తోటల ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తోటల ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశములో ఆ సంఘానికి శ్రీ ఎ. ఎస్. వెంకటస్వామి అధ్యక్షుడుగా శ్రీ బి. బుచ్చయ్య కార్యదర్శిగా

ఆఫ్‌షోర్ ఫిషింగ్ స్టేషన్

కృష్ణనగర్, విశాఖపట్నం-2

విశాఖపట్నం, ఆఫ్‌షోర్ ఫిషింగ్ స్టేషన్, ఫిషింగ్ వెజల్స్‌ద్వారా చేపల పట్టే ప్రదేశము వేలంకొఱకు ప్రముఖ చేపల డీలర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి. గెలుపొందే టెండర్‌దార్లు రు. 5,000/- నగదు సెక్యూరిటీ చెల్లించవలెను మరియు ప్రభుత్వంతో కాంట్రాక్టుపై సంతకం చేయవలెను. పూర్తి వివరములను స్టేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ నుండి ఉ॥ 10-0 నుండి సా॥ 6-0 మధ్యన పొందవచ్చును. టెండర్లు అసిస్టెంట్ డైరెక్టర్‌కు 21-8-68 సా॥ 3-0 వరకు అందజేయవలెను. ఇతర నిబంధనలు మామూలుగానే వుంటుటబట్టి ఫిషరీస్ కో-ఆపరేటివ్స్‌కు ప్రాధాన్యత యివ్వబడును. తక్కువ రేటు టెండరయిన అంగీకరించుటకు అసిస్టెంట్ డైరెక్టర్ బద్ధుడై వుండడు.

DA-XIX (219) / 63

4 వ సంయుక్త వారం

శ్రీ వేంకటరామా ఫిలింస్ వారి:

విష్ణుమాయ

తా: కృష్ణకుమారి, జయంతి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య, శివరావు.

ప్యాలెస్ అలంకార్
హైద్రాబాద్ సికింద్రాబాద్
మార్కండేయ- వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు:
3-15, 6-30, 9-30.

ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

అంజలిలో

మ్యాట్నీ ప్రదర్శనలో
ప్రథమంగా
నేడు సా॥ 3-0 గం॥

ప్రత్యేక మ్యాట్నీ

నవకళా నికేతన్స్ సమర్పించు:

హవామహల్

(కలర్‌లో 6 నృత్య సన్నివేశములు)

తా॥ రంజన్, హెలెన్, తివారి.

సంగీతం: అవినాష్ వ్యాస్

14 వ వారం

కుటుంబములకు హాస్యాన్ని అందించు ఉత్తమ చిత్రం.

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాఖోటె.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్-హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (422 62)

హైదరాబాద్, ఆగస్టు 13

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	57-00 59-00
గుజ్జులు	61-00 64-50
19 నెంబర్లు	54-00 58-00
దొడ్డుబియ్యం	51-00 53-00
బసంగి	52-00 53-00
నానకరాములు	58-00 62-00
బంగారు తీగెలు	67-0 70-0
గొట్టెబియ్యం	45-00 49-00
24 నెంబర్లు	67-0 69-0
ఎస్.కె.కె. బియ్యం	65-0 67-0
కొత్తసాంబర్లు	64-00 75-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	60-00 61-00
వచ్చన్నలు	83-00 84-50
చట్టి జొన్నలు	30-00 35-00
తెల్ల జొన్నలు	39-00 44-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	60-00 65-00
కందులుచిన్నవి	54-00 58-00
మినుములు	55-00 63-00
సెనగలు	44-00 45-50
పెసలు	32-00 40-00
ఉలవలు	30-50 31-00
తెల్లం	95-00 100-00
మిరపకాయలు	220-00 295-00
చింతపండు	40-00 62-00
పుల్లిగడ్డ	20-00 28-50
యెల్లిగడ్డ	80-00 85-00
తెల్లనువ్వులు	87-00 100-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	44-00 45-00
ఇలాచివల్కు పెద్దది	104-00 107-00
ఇలాచివల్కు సం॥1కి	70-00 80-00
బన్సిగోధుమలు	52-00 64-00
శర్బతిగోధుమలు	51-00 55-00
కందిపప్పు పెద్దది	75-00 79-00
కందిపప్పు చిన్నది	78-00 82-00
సెనగపప్పు	52-00 56-00
మినుపపప్పు	80-00 85-00
పెసరపప్పు	58-00 65-00
పల్కు నూనె 10కిలో	18-00 18-06
కల్నిపిండి	26-00 26-25
ప్రత్తిగింజలు	34-00 38-00

స్వర్ణకారుల సభ

హైద్రాబాదు, ఆగస్టు 13

ఆగస్టు 14 నాడు మధ్యాహ్నం 3 గంటలకు వైశ్యభవన్ హిల్‌ఖాన హైద్రాబాదులో శ్రీ యం. గోవిందాచారి అధ్యక్షతన స్వర్ణకారుల బహిరంగ సభ జరుగుతుంది.

ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటర్ల కర్మాగారం

హైద్రాబాదు, ఆగస్టు 13

మిగ్ విమానాల ఫ్యాక్టరీ యూనిట్లలో ఒకటగు ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటర్లకర్మాగారం హైద్రాబాదులో ఏర్పరచబడే అవకాశాలున్నాయి.

నర్సాపూరు రోడ్‌పై ఏసియాటికు ఆక్సిజన్ లిమిటెడుకు శంకుస్థాపన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య ఈ విషయాన్ని తెలిపారు.

ఈ కర్మాగార స్థాపనకై హైదరాబాదు నగరంలో కొన్ని స్థలాల రక్షణ్ నిపుణులు పరిశీలించారు. ఫలకునామాకు సమీపంలో గల మైసారము వద్దరు. 600 లక్షలతో ఏర్పరచబడుతుంది,

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఏసియాటికు ఆక్సిజన్ కర్మాగారానికి శంకుస్థాపన చేశారు.

....+—

శ్రీమతి రాజ్యం సిన్హకు న్యూస్ ఎడిటర్ పదవి

హైద్రాబాదు, ఆగస్టు 12

రాష్ట్ర సమాచార కేంద్రంలో ప్రణాళికా ప్రచారశాఖ డిప్యూటీ డైరెక్టరుగా ఉన్న శ్రీమతి రాజ్యం సిన్హా, ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో న్యూస్ ఎడిటర్‌గా నియమింపబడ్డారు. ఈనెలా మూడవ వారంలో ఆమె ఆ పదవిలో చేరుతారు. మూడు సంవత్సరాలబట్టి ఆమె ఇక్కడపనిచేస్తున్నది.

.....

సిద్దిపేట విద్యార్థి సంఘం ఎన్నికలు

సిద్దిపేట, ఆగస్టు 13

సిద్దిపేట విద్యార్థి సంఘ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీయం. శ్రీరాములు అధ్యక్షతన ఈ దిగువ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది:ఉపాధ్యక్షులు శ్రీ నర్సిహ్మారెడ్డి. ప్రధాన కార్యదర్శి శ్రీ జాల్ రాజ్, సారస్వత కార్యదర్శి శ్రీ హన్మంతరెడ్డి, ఫీల్డు క్యాప్టెన్ శ్రీ పి. వెంకటరావు.

....—

సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి

హైద్రాబాదు, ఆగస్టు 13

1968 జులైలో సింగరేణి గ్రూపు బొగ్గు గనుల్లో 284670 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. గత సంవత్సరము ఇదే నెలలో ఈ గనులందు ఉత్పత్తి అయిన బొగ్గు 242893 టన్నులు.

నల్లగొండలో గ్రామీణ రక్షణ దళాల కృషి

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, ఆగస్టు 13

నల్లగొండజిల్లాలోని మొత్తం 650 గ్రామ పంచాయతీలలో గ్రామీణ రక్షణ దళాల పథకము ఆచరణలోకి తేబడినది. జిల్లాలోని వివిధ గ్రామాలలో 29727 వ్యక్తులు గ్రామీణ రక్షణ దళములోను మరియు రక్షణ బ్యాంకులలోను చేరినారు. దళపతులకు మరియు గ్రామీణ అత్యవసర సంఘము సభ్యులకు శిక్షణ ఇచ్చు నిమిత్తము కొన్ని శిక్షణ శిబిరాలు నిర్వహించబడినవి. సుమారు 700 మంది దళపతులకు శిక్షణ ఇవ్వబడినది.

జిల్లాలో రక్షణ లేబర్ బ్యాంకుల ద్వారా 80.88 లక్ష రూ. విలువచేసే వివిధ నిర్మాణాత్మక కార్యక్రమాలు, అప్రోచ్ రోడ్లు, నీటికాలువల ప్రత్వకము, కంపోస్టు, భూములను చదును చేయడమువంటి మొదలగు కార్యక్రమాలు రక్షణ లేబర్ బ్యాంకుసభ్యుల ద్వారా నిర్వహించబడినవి.

దేవరకొండ

దేవరకొండ పంచాయతీ సమితిలో సుమారు 72 మంది గ్రామీణ రక్షణ దళములలో చేరినారు, 35 మంది దళపతులకు శిక్షత ఇవ్వబడినది.

మిర్యాలగూడా

మిర్యాలగూడెంసమితిలోని ఆమన్‌గల్ గ్రామానికి చెందిన సుమారు 200 మంది డిపెన్స్ లేబరు బ్యాంకు సభ్యులు మూసీప్రాజెక్టు ఫీడర్ కెనాలులో సుమారు 2వేల రూ. విలువగల పనిచేసినారు.

ఆలేరు

ఆలేర్ సమితి ప్రాంతములో 1000 మంది స్త్రీలు గ్రామీణరక్షణ దళములలో చేరినారు. 1280 సేవకులు శ్రమదాన కార్యక్రమము చేపట్టినారు.

తురకపల్లి

తురకపల్లి గ్రామీణ రక్షణ దళమువారు సుమారు 8440రూ. విలువచేసే పనులు నిర్వహించినారు.250 గ్రామీణ రక్షణదళ సభ్యులు సుమారు వేయి రూ.విలువగల రాయిని పాలెం గ్రామములోని ఒక చెరువును పునరుద్ధరణ చేశారు.

—....

సంస్కృతం, శాస్త్రాలు అధ్యయనం చేయాలి

శ్రీ చలంచర్ల ఉద్బోధ

హైద్రాబాదు, ఆగస్టు 13

"ప్రాచీన పద్ధతిలో సంస్కృతము-శాస్త్రాలు అధ్యయనము చెయ్యాలి-సంస్కృత విద్యార్థులకు ఆకర్షణీయమైన విద్యార్థి వేతనాలూ, పండితులకు కళాశాలలోని ఇతర విషయాలు బోధించే వారికిచ్చే వేతనాలూ సమముగా ఉండాలి. ఈ విషయంలో భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, గట్టి ప్రయత్నాలు చేయకపోతే దేశములో పండిత శ్రమం కలిగి మన సంస్కృతికి మూలధనాలైన శాస్త్రాలే రూపాలే పోయే ప్రమాదం వస్తుంది-అని ఆంధ్ర ప్రాచ్యకళాశాలలో వివిధ సంస్థల ప్రధాన జరిగిన మహా మహోపాధ్యాయ శ్రీ వాసుదేవ శాస్త్రి అభ్యంకర్ శతవార్షిక జయంతి మహోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ చలమచెర్ల రంగాచార్యులు పాచ్చరించారు.

ఆ సందర్భంలో మాట్లాడుతూ "పూర్వ కాలంనుండి వస్తున్న బ్రిటిష్ ప్రభుత్వము వారిచే కూడ గుర్తింపబడిన "మహామహోపాధ్యాయ" విద్వత్పట్టమును జాతీయ ప్రభుత్వం రద్దు చేయుట విచారకరమనీ, వెంటనే దానిని పునరుద్ధరించాలనీ కూడ ఆచార్యులు సూచించారు.

శ్రీ డి. జి. పాధ్యే తమసంస్కృత వ్యాసంలో శ్రీ వాసుదేవ శాస్త్రి జీవితచరిత్రను రచనలను వివరించారు. శ్రీమాన్ ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులు శ్రీ పి. జి. లాలే కూడ శ్రీశాస్త్రి ప్రతిభను, వారు సంస్కృతమునకు చేసిన సేవను ఉగ్గడిస్తూ ఉపన్యసించారు.

....—....

మలేసియా ఫెడరేషన్

నిర్మాణం రెండు వారాలు వాయిదా పడవచ్చు

న్యూయార్కు, ఆగస్టు 13

ఆగస్టు 31న స్వాతంత్ర్యాన్ని పొందే సారవాక్ ఉత్తర బోర్నియోలతో ఏర్పడనున్న మలేసియా ఫెడరేషన్ ఏర్పాటు మరో రెండు వారాలు వాయిదా పడగలసూచనలు కాన్పిస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాలలో అక్కడి ప్రజలు మలేసియాలో చేరదలుస్తున్నదీ లేని సమితి పరిశీలకులు తెలుసుకునేందుకు వీలుగా ఈ ఫెడరేషన్ నిర్మాణం వాయిదా పడవచ్చును.

అఖిల కేరళ హిందీ సదస్సు

ఎర్నాకుళం (కేరళ), ఆగస్టు 13

దక్షిణ భారత హిందీ ప్రచార సభ కేరళ శాఖ యాజమాన్యమున సెప్టెంబరు 7, 8 తేదీలలో ఎర్నాకుళములో అఖిల కేరళ హిందీ సదస్సు జరుగనున్నది. శ్రీ బూరుగుల రామకృష్ణారావు అధ్యక్షత వహించగలరు. పంజాబు గవర్నరు శ్రీ పట్టంతాను పిళ్ళై సదస్సును ప్రారంభించగలరు.

ఆ సదస్సులో కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, మైసూరు విద్యాశాఖామాత్యులు శ్రీ ఎస్.ఆర్. కంఠి, శ్రీ కేళప్పన్, పనండిల్లి గోవిందమీనన్, కేరళ మహాకవి శ్రీ శంకర కురుప్, కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సి. అచ్యుత మీనన్, జనసంఘ కార్యదర్శి శ్రీ పరమేశ్వరన్, పి. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ కుంజరామన్ నంబియారు, కేరళ యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు శ్రీ సామ్యుయల్ మత్తయి మొదలగు పలువురు పాల్గొనుటకు దయతో అంగీకరించిరి.

శ్రీ ఎన్. సుందరయ్యను అధ్యక్షులుగా, శ్రీ వేమూరి అంజనేయశర్మ రామచంద్రన్ పొట్టి కార్యదర్శులుగా ఆహ్వానసంఘం ఎన్నుకొనబడినది.

....—

పాపన్నపేట హైస్కూలు విద్యార్థుల హర్తాళ్

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, ఆగస్టు 13

అందోలు తాలూకా పాపన్నపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుండి భారీ యెత్తున ఊరేగింపు తీసినారు. ఈ ఊరేగింపులో వందలాది విద్యార్థులు పాల్గొన్నారు.

ఇక్కడ ప్రస్తుతం ఇన్‌ఛార్జి హెడ్ మాస్టరుగాయున్న కె. ఏసు రత్నం తదాదిలావార్త వినగానే విద్యార్థులలో ఆందోళన కలిగింది. విద్యార్థులు రత్నం ఉపాధ్యాయులు ఉండాలనే నినాదాలు చేస్తూ గ్రామములోని ముఖ్యవీధుల గుండా తిరిగినారు.

శ్రీ రత్నం ఉపాధ్యాయులు హెచ్,యస్.సి. తరగతికి ఇంగ్లీషు, సైన్సు, లెక్కలు బోధించేవారట. శ్రీ రత్నం తప్ప ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులలో 11 వ తరగతి ఇంగ్లీషును సులభముగా బోధించేవారు ఎవరూ లేరని విద్యార్థులవల్ల తెలియుచున్నది. యిప్పుడు వీరి స్థానములో ఒక మెట్రికులేట్ ఉపాధ్యాయుణ్ని నియమించడంతో అలజడి చెలరేగినది.

ఇట్టి సమ్మె రత్నం ఉపాధ్యాయుల తదాదిలా ఉత్తర్వు రద్దుఅయ్యేవరకు కొనసాగనున్నట్లు విశ్వసనీయముగా తెలియవచ్చినది. కావున విద్యాశాఖాధికారులు శాంతిప్రదతలదృష్ట్యా వెంటనే తగు చర్యలు గైకొనాలని విద్యార్థులు వారి పోషకులు కోరుచున్నారు.

అధిక పన్నులకు నిరసనగా అందోలులో సంతకాల సేకరణ

అందోలు తాలూకా రైతుసంఘం అధికధరలకు, అధికపన్నులకు నిర్బంధ పొదుపునకు నిరసనగా యీనెల 1 వ తేదీనుండి సంతకాల సేకరణ జరుపుచున్నది. యిట్టి సంతకాలు సేకరించి భారతకమ్యూనిస్టుపార్టీకి పంపుతారని తెలుస్తున్నది.

గడిపెద్దాపురం పాఠశాలలో 8వ తరగతికి ప్రారంభోత్సవం

జోగిపేటకు ఎనమిది మైళ్ల దూరములో ఉన్న గడిపెద్దాపురంలో మాధ్యమిక పాఠశాల 8 వ తరగతికి శ్రీ రాజారామచంద్రారెడ్డి (పాపన్నపేట సంస్థానము) ప్రారంభోత్సవము చేశారు. యీ ప్రారంభోత్సవానికి మాజీ శాసన సభ్యుడు శ్రీ వెంకట రాజేశ్వర్ జ్యోషి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రాజారాంచంద్రారెడ్డి. వెంకట రాజేశ్వర్ జ్యోషి చిక్కోడ్ లక్ష్మణ్‌రావు, శంకర్ రెడ్డి విద్యాఅభివృద్ధిగురించి ప్రసంగించిరి.

చౌటుకూరు

జోగిపేట బ్లాకు చౌటుకూరు గ్రామమునందు అగస్టు 2వ తేదీనాడు మధ్యాహ్న భోజన కార్యక్రమ నిర్ణయము నిమిత్తమై సమావేశము జరిగెను. సుమారు 100 మంది గ్రామస్థులు, వయోజనులు సహకార సంఘ సభ్యులు పాల్గొనిరి. బి.డి.ఓ యం. శ్రీ థామస్ అధ్యక్షత వహించిరి. విద్యా విస్తృతాధికారిగారు సమావేశారంభంలో మధ్యాహ్నభోజన కార్యక్రమ ఉద్దేశములను, ప్రజలబాధ్యతలను విపులముగా నివరించినారు. శ్రీ వెంకటేశ్వరరావు గ్రామప్రజల సహకారమును గూర్చి చర్చించిరి. శ్రీ యాసీన్ ఖాదరీ వ్యవసాయ విస్తృతాధికారి, శ్రీ అచ్యుతరావు వ్యవసాయతీ విస్తృతాధికారి, శ్రీ విష్ణుమూర్తి ఎక్స్‌టెన్షన్ సూపర్‌వైజర్. శ్రీ పండరీనాథ్ ప్రోగ్రెస్ అసిస్టెంటు, హనుమంతరావు గ్రామసేవక్‌గార్లు ఈ కార్యక్రమమునందు పాల్గొనిరి.

షంషాబాదు పరిసర గ్రామాల్లో పిచ్చికుక్కల స్వైరవిహారం

ఒకని మృతి; భీతాహులైన గ్రామస్థుల స్థితి

హైద్రాబాదు, ఆగస్టు 13

హైద్రాబాదు నగరానికి 13 మైళ్ళ దూరంలో ఉన్న షంషాబాద్ చుట్టుప్రక్కనగల ఆరు గ్రామాలలోని ప్రజలు పిచ్చి కుక్కలస్వైరవిహారం వల్ల భీతాహులై ఉన్నారు. ఇదివరకే ఒక మనిషి ప్రాణం బలి అయినది,

గత వారం తొండపల్లి సర్పంచు కుక్కకు పిచ్చెత్తడంతో పరిస్థితి ఉధృతమైనది. ఆ కుక్క ఇద్దరు యువకులను కరిచింది. వారిలో ఒకరు మరణించారు.

మరోఅతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తొండపల్లి నుండి ఈ పిచ్చికుక్క షంషాబాదు, రాళ్ళగూడా, కోత్వాల్‌గూడా, దుద్దు, పాలమాకూల్ మొదలగు గ్రామాలకు వెళ్ళింది, ప్రతిచోట ఈ కుక్క మనుష్యులను, కుక్కలను గాడిదలనుకరిచింది.

కోత్వాల్ గూడాలోని ఒకగాడిదను ఈ పిచ్చి కుక్క కరవడం వల్ల దానికి కూడా పిచ్చెక్కింది. గ్రామస్తులను నానా ఇబ్బందులు పెట్టింది.

పిచ్చెక్కిన ఈ గాడిదను చంపివేయడం గ్రామస్థులకు అనివార్యమైనది, దాన్ని ఏ ప్రదేశంలో అయితే చంపారో, అక్కడే ఉంచారు. దాని మాంసాన్ని గ్రామంలోని కుక్కలు తిన్నవి. గాడిదమాంసం తిన్నకుక్కలన్నింటికీ పిచ్చెక్కింది. పరిసరగ్రామాలకు వెళ్ళినవి:

షంషాబాదు పరిషత్తు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ కిష్టయ్యను ఇంకా పెద్దమందిని కరచినవి.

పై గ్రామాలకు చెందిన ప్రజలు పిచ్చెక్కిన కుక్కలను చంపడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ కుక్కలను చంపే విషం లభ్యం కావడం లేదు.

—....

నిజామాబాద్ పద్మశాలి సంఘ ఎన్నికలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాదు, ఆగస్టు 13

ఈమధ్య నిజామాబాదులో పద్మశాలి సంఘ భవనములో సంఘాధ్యక్షులయిన శ్రీయస్.ఆర్. మల్లయ్యఅధ్యక్షతన సమావేశమై కొత్తసంవత్సరమునకు ఈదిగువ కార్యనిర్వాహకవర్గము ఎన్నికైనది: అధ్యక్షులు శ్రీగర్‌దాస్ రామస్వామి, ఉపాధ్యక్షులుశ్రీపెంటం దత్తాత్రీ, కార్యదర్శి శ్రీ అంబేడి శంకర్, కోశాధికారి శ్రీ గర్‌దాస్ గంగాధాం మరియు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సంఘమునకు శ్రీయస్.ఆర్.మల్లయ్యదాదాపు 9సంవత్సరములుఅధ్యక్షులుగాఉండిరి.

....

రోటరీ క్లబ్ సమావేశము

ఈమధ్య నిజామాబాదు రోటరీక్లబ్ సమావేశము శ్రీ బచ్చుబాయి అధ్యక్షతన సమావేశమైనది. ఈ సభలో ఉస్మానియా యూనివర్సిటీ సహకార అధికారి శ్రీడి. కిషన్‌రావు మన భాష సమస్య నేడు దేశములో ఎలా ఉన్నదనే అంశంపైన ఉపన్యాసము ఇచ్చినారు. రోటరీక్లబ్ శ్రీడి.కిషన్‌రావుకు వందరూపాయల విలువగల పుస్తకములు ట్రేనింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఇవ్వుమని ఇచ్చినది. తదుపరి మాజీ అధ్యక్షులు శ్రీ కె. రామస్వామి కృతజ్ఞతలు చెప్పారు.

——

అమెరికా సహాయంతో మద్రాసులో దంత వ్యాధుల పరిశోధన

మద్రాసు, ఆగస్టు 13

దంత వ్యాధులకు సంబంధించిన ఒక కార్యక్రమాన్ని మద్రాసు మెడికల్ కాలేజీలో దాని దంతశాస్త్ర ప్రొఫెసరు డాక్టరు సి.డి. మిగ్‌లానీ త్వరలో ప్రారంభించనున్నాడు.

దేశంలో దంతశాస్త్ర పరిశోధనకు ఇది చాలా ముఖ్య కార్యక్రమం. ఇండియాలోని అమెరికన్ పి. ఎల్. 480 నిధుల మంచి ఈ కార్యక్రమానికి ధనసహాయం లభిస్తుంది.

ఇట్టికార్యక్రమాన్ని ఇండియాలో అమలు జరపటం ఇదే మొదటిసారి. మద్రాసులోనూ, తదితరచోట్ల చిగుళ్ళ జబ్బుతో బాధపడుతున్నవారు మొత్తం జనాభాలో 80 శాతందాకా ఉన్నారు. అందువల్ల ఈ కార్యక్రమానికి ప్రాముఖ్యము ఏర్పడింది.

పయేరియా, జింజివిటీస్, పెరియాండొంటిటీస్ అనేవి ఈవ్యాధులు. ఓరల్ కాల్‌క్యులస్ (పంటి చిగుళ్ళలోని గట్టిపదార్థం) ఈ వ్యాధులకు ఎంతవరకు కారణమో నిర్ణయించటానికి డాక్టరు మిగ్‌లానే ఈ పరిశోధనలో కృషిచేస్తారు.

పంటి వ్యాధులను తగ్గించటంలో ఈ కార్యక్రమం బాగా తోడ్పడగలదని మద్రాసులోని దంతవైద్యులు ఆశాభావం వెలిబుచ్చారు.

డాక్టర్ ఎస్. కె. మిత్రా మృతి

కలకత్తా, ఆగస్టు 13

ప్రఖ్యాత సైంటిస్టు డా॥ ఎస్. కె. మిత్రా నేటి మధ్యాహ్నం దివంగతులైనారు.

బొకారో ఉక్కు కర్మాగారం

మూడవ ప్రణాళికలో తప్పక చేపట్టబడుతుంది

న్యూఢిల్లీ, ఆగస్టు 13

బొకారో ఉక్కు కర్మాగారానికి యునైటెడ్ స్టేట్సు ఏ మేరకుసహాయమిచ్చేది ఇంకా ఇదమిద్ధంగా తేలలేదని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో తెలిపారు.

అమెరికా సహాయం లభించినా లభించక పోయినా ఈ ప్రాజెక్టు 3వ ప్రణాళికలో చేపట్టబడుతుందని వీరు సూచించారు. ఈ ప్రాజెక్టు విదేశ సహాయంతో ముడిపడి ఉన్నా నిర్మాణము ఆలస్యంకాకుండా అన్ని చర్యలు తీసుకోబడినవని గూడా సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు.

టెండర్ నోటీస్

పంచాయత్ సమితి బ్లాక్ గద్వాల

గద్వాల పంచాయత్ సమితి బ్లాక్, రూరల్ కమ్యూనిటీ వర్కుషాప్‌కు దిగువ మిషనరీ సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరము
(1)	24" బ్యాండ్- సా మరియు తగిన మోటార్,
(2)	36" ,, ,,
(3)	40" ,, ,,

బ్యాండ్-సా- మోటార్ మరియు పైన పేర్కొన్న బ్యాండ్-సాలకు తగిన రాబెట్టులకు విడికొటేషన్లు యివ్వవలెను. టెండర్లన్నియు 21-8-1968 సా॥ 4-0 గం॥ వరకు దిగువసంతకం చేసినవారికి అందజేయవలెను. అదేరోజు సా॥ 4-30 కు టెండర్లు తెరువబడును. గద్వాలలో మిషనరీ ఏర్పాటుకు (ట్రయల్ ఇవ్వవలెను.) కూడ చార్జీలు యివ్వవలెను. గద్వాల రైల్వేస్టేషన్‌కు వస్తువుల సప్లయికి చార్జీలతో సహా రేట్లు వుండవలెను.

ఏ కారణము చూపక ఏ టెండరయిన అంగీకరించుట, నిరాకరించుటకు దిగువసంతకం చేసినవారు హక్కుగలిగియున్నారు.

(సం) బి. కృష్ణమూర్తి

బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్.

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు

క్రెస్ట్ పెన్స్ (రిజిష్టర్డు)

నమ్మకంగా, మన్నిక అయినవి

సోల్ ఏజంట్లు:

క్రెస్ట్ పెన్ కంపెని

15-6-567, సిద్దంబర్ బజార్: హైద్రాబాద్-12.

(SABA)

8 వ సంయుక్త వారం

వాసు ఫిలిమ్స్

అనుబంధాలు

దక్షకుడు రామకృష్ణ ఫిలిమ్స్

దీపక్
హైద్రాబాద్
2-30, 6-00, 9-30.

అంజలి
సికింద్రాబాద్
6-00, 9-30.

4 వ వారం: శ్రీనివాస్- వరంగల్

నేటి రాత్రి నేటి రాత్రి

సాహస సంఘర్షణలతో పాటు కథాఘట్టాలతో ప్రేమసన్నివేశాలతో హాస్యస్థం విధానాలతో మీరు తన్మయులు కాగల చిత్రం

మద్రాస్ సినీ లేబొరేటరీ వారి:

నరాంతకుడు

(తెలుగు)

దర్శకత్వం: రామన్న.

తా: ఇ. వి. సరోజ, కుచలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం, పద్మినీ ప్రియదర్శిని, జెమిని చంద్ర.

కమల్
హైద్రాబాద్

రాజేశ్వర్
సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

2 వ సంయుక్త వారం

రహత్‌మహల్ - ముషీరాబాద్‌లో

సి. కె. సి. వారి

పతిగౌరవమే సతికానందం

[తెలుగు]

16వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అవతరణకై త్యాగంచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు పూర్ణాహుతి రీల్ కూడా చూపించబడుచున్నది.

ఆటలు: 6-30 మరియు 9-30.

—ఉదయశ్రీ విడుదల.



హైదరాబాద్-ఎ

గురువారం ఆగస్టు 15

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-10 ఎర్రకోటపై పతాకావిష్కరణ: ఢిల్లీ నుండి ప్రత్యేక వ్యాఖ్య, 8-00 ఆం-వా, 8-10 ప్రస్తుతాంశం, 8-30 చతుర్విధ కవితా ప్రదర్శన (విజయవాడ నుండి రిలే), 9-00 పత్రికా సారాంశ సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు, 1-30 జాతీయ గీతాలు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 విశ్వభారతి రూపకం, 3-00 విశ్వభారతం సంగీత నాటిక, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాఠీ లోతలకు, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 గంగూబాయ్ హంగల్. కుమార్ గంధర్వ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 స్వతంత్రతా పుకార్తి సంగీతరూపకం, 10-00 బాలాసాహెబ్ పూంచ్‌వాలే: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 నగరంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలపై రేడియో సమీక్ష, 7-30 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము, డా॥ నీలం సంజీవరెడ్డి, 8-45 లలిత సంగీతం, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతం, 10-00 జైత్రయాత్ర సంగీత రూపకం (విజయవాడ నుండి రిలే), 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: మాతృవందనం, రచన: వేంకటపార్వతీశ్వర కవులు, సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-10 ఎర్రకోటపై పతాకావిష్కరణ, ఢిల్లీ నుండి ప్రత్యేక వ్యాఖ్య, 8-00 ఆం-వా, 8-10 నేటి విశేషం, 8-15 అష్టావధానం: పి.వి. సుబ్బన్న శతావధాని, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్య

ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

(ఎ) విజయవాడలో కృష్ణా డివిజన్‌లోను (బి) గుంటూరులో గుంటూరు డివిజన్‌లోను టైర్ల రిట్రేడింగ్, రిరీడింగ్ పనులకై సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. 1963 ఆగస్టు 19 నుండి 24వ తేదీవరకు ఈ (ఎ), (బి) పనులకై ఖాళీ టెండర్ ఫారాలు రు. 5 లు చెల్లించి ముషీరాబాద్, హైదరాబాద్-20 లోని ఆర్. టి. సి. కార్యాలయము దు పర్చేజి ఆఫీసర్ (జనరల్)నుండి పొందవచ్చును. పూర్తి చేయబడిన టెండర్లు 1963 సెప్టెంబరు 9వ తేదీ మధ్యాహ్నం 2-30 వరకు తీసుకోబడి అదేరోజు మధ్యాహ్నము 3 గంటలకు తెరువబడుతాయి.

ముషీరాబాద్, హైదరాబాద్. } చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

రేపు సా॥ 2-45 గం.
విడుదల
'శ్రీకృష్ణార్జున యుద్ధం'
కా॥ ఎ. నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, కాంతారావు
జగత్
(సైదాబాద్) హైదరాబాద్.
ఆటలు: 2-45, 6-15, 9-45.

నేటి రాత్రి
రాయల్ స్టుడియోస్:
దేవసుందరి
తా: కాంతారావు, జానకి, రాజనాల, ఎ. వి. సుబ్బారావు, శివరావు,
రీగల్ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-30, 9-30.
అద్భుత ఆకర్షణ: పడుకొండలస్వామి మాహాత్మ్యం రీల్ చూపబడును.
— ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

రేపు మ॥ 12-00 గం॥కు గొప్ప విడుదల
వసంత్ జోగ్లేకర్స్:
ఆజ్ హార్ కల్
పాటలు: సాహిర్. సంగీతం: రవి.
సంభాషణలు: అక్తర్-ఉల్-ఇమాన్
తా॥ అశోక్‌కుమార్, సునీల్ దత్, నందా, తనూజా, సుదేశ్‌కుమార్, ఆగా, ధుమల్.
దిల్షాద్-హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్
రేపటి నుండి 18 వ తేదీ ఆదివారం వరకు 4 ఆటలు:
మధ్యాహ్నం 12 గంట 3-15, సా॥ 6-30, రాత్రి 9-30.
దిల్షాద్‌లో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు, మినర్వాలో ఆటల వేళలదు అడ్వాన్స్ బుకింగ్.
దిల్షాద్ విడుదల.

విద్యా ప్రమాణాలు పెరుగాలంటే ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి

కానీ రాజకీయాలలో మాత్రం పాల్గొనరాదని

చిట్యాల సభలో విద్యావేత్తల విజ్ఞప్తి

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, ఆగస్టు 13

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డిని నార్కట్‌పల్లి ఉపాధ్యాయ సంఘము చిట్యాల గ్రామములో ఘనముగా సన్మానించారు.

ఈ సందర్భముగా ఏర్పాటు చేయబడిన సమావేశానికి స్థానికవిద్యాశాఖమిటీ పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ ఇమ్మడి నర్సయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రశాసనమండలిలోని ఉపాధ్యాయ సంఘము ప్రతినిధి శ్రీ వి.వి. రాఘవాచారి జిల్లా ఉపాధ్యాయ సంఘము కార్యనిర్వాహక ప్రతినిధులు వృత్తికా విశేషరులు చాలమంది ప్రజలు పాల్గొన్నారు. నార్కట్‌పల్లి జిల్లాకు ఉపాధ్యాయసంఘము అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి సన్మాన పత్రాన్ని అందజేశారు.

శ్రీ వి. వి. రాఘవాచారి ఉపన్యసిస్తూ విద్య కేవలం విజ్ఞానానికి మాత్రమే పరిమితంకాదు. పరీక్షలలో ఉత్తీర్ణులు కావటముతోనే కాదు, విద్య మానవుని సంస్కార పూరితముగా రూపొందిస్తుందని అన్నారు.

"అమూల్యమైన విద్యను ప్రసాదించడమే ఉపాధ్యాయుల కర్తవ్యము, ఉపాధ్యాయులు తమ కర్తవ్య నిర్వహణను సక్రమముగా నెరవేర్చుతున్నారా అనే పరిశీలన యీనాడు చాలా తీవ్రముగా ఉంది కాని ఉపాధ్యాయుడు కర్తవ్య నిర్వహణను సక్రమముగా నెరవేర్చలేకపోవడానికి కారణం ఏమిటియనే విచక్షణకరువైనదని ఆయన అన్నారు.

విద్యాప్రమాణాల తగ్గుదల

ప్రస్తుతము పాఠశాలల ఏర్పాట్లు అతిచురుకుగా సాగుతున్నవి. క్లాస్‌లు అదనముగా ఏర్పాట్లుకూడా జరుగుచున్నవి. అయినా విద్యా స్థాయి మాత్రం రోజు రోజు అధ్వాన్నముగా అవుతున్నది. విద్యాస్థాయిదిగజారడానికి కేవలము ఉపాధ్యాయులే కారణం కాజాలరు. ఇందుకు కొంతవరకు ప్రభుత్వమే కారణ మనవచ్చును ఎందుచేతనంటే పాఠ్యపుస్తకాలను నిర్ణయించడములోనే ప్రభుత్వము కొంత అనాలోచితముగా నిర్ణయము గైకొనడము వలన ఏతరగతికి ఏస్థాయిలో పాఠ్యపుస్తకము ఉండాలో నిర్ణీతముగా యుండుటలేదు. ఉదా:మూడవ తరగతిలో పరబ్రహ్మయనేశబ్దమవస్తే ఆ ముక్కుపచ్చాలారని ముగ్ధులకు ఆ శబ్దాన్ని ఎలా వివరించ కలుగుతారు యని పేర్కొన్నారు శ్రీ రాఘవాచారి.

విద్యాస్థాయిపెరిగి సమాజంలో వాస్తవమైన అభివృద్ధి రావాలంటే ఉపాధ్యాయుని సంపూర్ణముగా విశ్వసించి అతనిని సర్వస్వతంత్రునిగా చేయాలి. ఈ విధమైన పరివర్తనవస్తేనే నవసమాజనిర్మాణానికి ఆస్కారం ఉంటుంది. అయితే ప్రభుత్వం ఉపాధ్యాయుని ఎంతమాత్రము విశ్వసించుట లేదు. వయోజనఎన్నికల పద్ధతిద్వారా అక్షరం జ్ఞానం లేనివారికి కూడా ఓటు హక్కును ఇచ్చినప్పుడు చదువు సంస్కారంగల ఉపాధ్యాయుని కనీసము విశ్వసించక పోవడానికి కారణం ఏమిటి ఈ విషయములో ఉపాధ్యాయులు ప్రజాభిప్రాయం సేకరించాలి యని పేర్కొన్నారు ఆయన.

1-11-53 నుంచి ఉద్యోగాలలో ప్రవేశించిన ఉపాధ్యాయుల యెడల ప్రభుత్వం బాధ్యతారహితంగా ఉదాసీనముగా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తున్నది. అత్యవసరపరిస్థితి అనే నెపంతో ఉపాధ్యాయులను ఉద్యోగాల నుండి తీసివేయాలనే నిర్ణయము చాలా ప్రమాదకరమైనది. ఈ విషయము తెలంగాణప్రాంతీయ సంఘము దృష్టికి తీసుకరాబడినదన్నారు శ్రీ రాఘవాచారి.

శ్రీ రాంచంద్రారెడ్డి సన్మానానికి సమాధానం చెపుతూ ఈనాటి సన్మానము వలన నాపై గురుతరమైన బాధ్యత పడినదన్నారు. 1-11-56 నుంచి ఉద్యోగాలలో ప్రవేశించిన ఉపాధ్యాయుల పరిస్థితి ఆందోళనకరముగా యుంది. అయినా వారి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వంతో సంప్రదించగలమన్నారు.

పరిస్థితుల పరిణామంవలన సంస్థలో రెండు వర్గాలుగా చీలికలువచ్చే అవకాశం కలదు. కానిటకే సంస్థలో చీలికలువస్తే దాని పరిణామాలు చాలా అధ్వాన్నంగాయుంటుంది. మీరుఐక్యతతో నాతోసహకరిస్తే సమస్యలపరిష్కారానికి అవకాశం యుంటుంది.

ఉపాధ్యాయులను రాజకీయంలో ప్రవేశపజేయడం కూడనిపని. స్వీయ ప్రయోజనపరులెవరయినా ఉపాధ్యాయుని రాజకీయ రంగంలోకితీసుకవచ్చి ఉపయోగించుకుంటే ఈవిధంగానే ఉపాధ్యాయులు రాజకీయాలలో ప్రవేశిస్తే అందువలన ఏర్పడేఫలితం ఊహాతీతంగా యుంటుందన్నారు శ్రీ రెడ్డి.

శ్రీడి.వి. కృష్ణారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు అన్యోన్యంగా ఉండడం చాలాసంతోషింపవలసిన విషయం బ్లాక్ ఉపాధ్యాయవర్గం అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగించిన పిదప కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

రెడ్‌క్రాస్ శతాబ్ద్యుత్సవాలకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ కేంద్రకమిటీ 13వ తేదీన రాజభవన్‌లో గవర్నర్ సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్ అధ్యక్షతన సమావేశమైంది.

నిర్బంధ సైనిక శిక్షణ పథకం

రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

రక్షణ దళాలలో ఆఫీసర్లుగా జేరడానికి తగు అర్హతలు సంపాదించుకున్న అభ్యర్థులతో రిజర్వు దళాన్ని ఏర్పరుచుకోవడమే జాతీయ సైనిక విద్యార్థి దళం వాస్తవికోద్దేశమని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఈ సాయంత్రం ఆకాశవాణి ఢిల్లీ కేంద్రమునుంచి ప్రసంగిస్తూ అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవమునాడు ప్రవేశపెట్టబడుతున్న కళాశాలా, విశ్వవిద్యాలయ విద్యార్థుల నిర్బంధ సైనిక శిక్షణ పథకము ఈ లక్ష్య సిద్ధికి దోహదము చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

దేశములోని అన్ని విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలలలోనూ చదువుకుంటున్న దృఢకాయులయిన విద్యార్థులందరికీ నిర్బంధ సైనికశిక్షణ గరిపే పథకాన్ని ప్రవేశపెట్టే విషయాన్ని గురించినదీ నిర్ణయం. అటే, కళాశాలలలో చదువుకునే సుమారు తొమ్మిది లక్షల మంది విద్యార్థులకు యిక నుంచి నిర్బంధంగా సైనికశిక్షణ గరుపబడుతుందన్న మాట. పోస్టుగ్రాట్యుయేట్ విద్యార్థులకూ, విదేశాలనుంచి వచ్చిన విద్యార్థులకూ ఈ పథకం వర్తించదు అని ఆయన తెలిపారు.

శ్రీ చ్యవన్ తమ ప్రసంగములో ఇలా తెలిపారు:

విశ్వవిద్యాలయస్థాయిలో జాతీయ సైనిక విద్యార్థి దళ శిక్షణను నిర్బంధం చేయాలన్న నిర్ణయం యీఏడాది ఫిబ్రవరిలో జరిగింది. పట్టభద్రులు కాని దృఢకాయులయిన కళాశాలావిద్యార్థులందరికీ నిర్బంధసైనికశిక్షణ గరపాలని బొంబాయిలో అంతర్విశ్వవిద్యాలయమండలి సమావేశానికి హాజరైన విశ్వవిద్యాలయోపాధ్యక్షులు ఫిబ్రవరి 9వ తేదీన ఏకగ్రీవముగా నిర్ణయించారు. విద్యార్థినులకుకూడా ఈ శిక్షణసౌకర్యాలు కల్పించాలని చాలామంది విశ్వవిద్యాలయోపాధ్యక్షులు సూచించారు.

వీరి సిఫార్సుపట్ల హృదయపూర్వకముగా హర్షము ప్రకటించి, ఈ పథకము అమలుకు తగు సన్నాహాలు చేయవలసిందని జాతీయ సైనిక విద్యార్థి దళం డైరెక్టరు జనరలును భారత ప్రభుత్వం కోరింది. రాష్ట్రాల ముఖ్యమంత్రులుకూడా ఈ ప్రతిపాదనను బలపరిచారు. హైస్కూలు విద్యార్థులకు కూడా నిర్బంధ సైనిక శిక్షణ సౌకర్యాలు కల్పించాలని కొందరు ముఖ్యమంత్రులు కోరారు.

ఈ విషయాన్ని పరిశీలించినమీదట, నిర్బంధ సైనిక శిక్షణ పథకాన్ని ప్రారంభములో కళాశాలా స్థాయిలో ప్రవేశపెట్టాలనీ, తగినంతగా వసతులున్నప్పుడు ఆ పథకాన్ని హయ్యర్ సెకండరీ స్థాయికికూడా విస్తృతము చేయాలనీ నిర్ణయించబడింది. ఈ నిర్ణయము ఫలితముగా, కళాశాలా స్థాయిలో జాతీయ సైనిక విద్యార్థి దళము సంఖ్యబలం 4 1/2 లక్షల నుంచి సుమారు 9 లక్షలకు పెరుగుతుంది. అంటే రెట్టింపు అవుతుందన్నమాట.

ఈ పథకం పాక్షికంగా సైనికం, పాక్షికంగా విద్యాత్మకమూను. సైనికోద్యోగులసహాయముతో సైనిక శిక్షణ గరపబడుతోంది కాబట్టి యిది సైనిక పథకం. మామూలుగా విద్యాశిక్షణకు అనుబంధగా యిది నిర్వహించబడుతోంది. కాబట్టి యీ పథకం విద్యాత్మకం. ఈ విద్యార్థిసైనికులు వారి అధ్యాపకుల అదుపులోనే వుంటారు. వారికి ఎన్. సి. సి. ఆఫీసర్లుగా కమిషన్ హోదాలిచ్చారు. విద్యాసంస్థల అధిపతులూ, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులూ యీ పథకం నిర్వహణకు సంబంధించినక్రమశిక్షణకు బాధ్యత వహిస్తారు. నిజానికి విశ్వవిద్యాలయోపాధ్యక్షులందరికీ జాతీయ సైనిక విద్యార్థి దళములో గౌరవ కర్నల్ హోదానూవుంది.

ఈ పథకాన్ని నిర్వహించే అధ్యాపకులకు అఖిల భారత స్థాయిపదికపయి కాంప్తిలోని ఆఫీసర్ల శిక్షణకేంద్రములోనూ, మహారాష్ట్రలో పురందర్‌లోని జాతీయ సైనిక విద్యార్థిదళ పరిషత్తులోనూ శిక్షణ గరపబడుతోంది. కాంప్తి కేంద్రంలో ఒకేసారి 500 మందికి శిక్షణగరిపే దుకు సౌకర్యాలు వున్నాయి. ఇందులో ఆ అధ్యాపకులకు ప్రారంభ ప్రీమిపన్ శిక్షణతరగతులూ, యిదివరకే శిక్షణ పొందిన అధ్యాపకులకు పునశ్చరణతరగతులూ నిర్వహించబడతాయి. పురందర్ పరిషత్తులో ఒకేసారి 250 మంది అభ్యర్థులకు శిక్షణ గరిపే దుకు సౌకర్యము వుంది. జాతీయసైనికవిద్యార్థిదళంలో సీనియరుశాఖఅధ్యాపకులకుమాత్రమే యికక్కడ ఉన్నత శిక్షణ యివ్వబడుతుంది.

ఈయేడాది ఆగస్టు 15వ తేదీనుంచి యీపథకాన్ని అమలు జరిపే దుకుగాన వివిధ పాలక సమస్యల పరిశీలనకు జాతీయ సైనిక విద్యార్థి దళము డైరెక్టరు జనరలుకు ఆరు నెలల వ్యవధి మాత్రమేవుంది.

అదనముగా, మరో 5 లక్షలమంది సైనిక విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమయ్యే ఆఫీసర్ల కొరతను తీర్చడానికి మాజీ సైనికోద్యోగులనూ, తగు అర్హతలుగల ఎన్. సి. సి. ఆఫీసర్లనూ పూర్తికాలిక ప్రాతిపదికపై నియమిస్తున్నారు ఆఫీసర్ల కొరతను తీర్చేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. ఇంతవరకూ మొత్తం మూడువేల మంది ఎన్. సి. సి. ఆఫీసర్లు గత కొద్దినెలలలోనూ తర్ఫీదు పొందారు.

జూనియర్ కమిషన్డు ఆఫీసర్లూ, ఎన్. సి. సి బోధకులలో దాదాపు 8వేల మంది తక్కువగా వున్నారు. అర్హులయిన మాజీ సైనికులకూ, పట్టభద్రులయిన మాజీ సైనిక విద్యార్థులకూ ఉద్యోగాలివ్వడం ద్వారా యీ కొరతను తీరుస్తున్నారు. దేశ వ్యాప్తంగా మాజీ సైనిక విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇంతవరకూ వారిలో దాదాపు మూడువేల మందిని ఎంచుకొని ఉద్యోగాలిచ్చారు.

శిక్షణకాలంలో అవసరమైన ప్రధాన సాధనసామగ్రి ఫిలు, సాయుధరహితమైన రైఫిళ్లు సైన్యానికే అవసరమవుతాయి కాబట్టి మొదట్లో ఎన్. సి. సి. సభ్యులకు అదేబరువు, అదేరూపంలో ఉన్న నమూనా రైఫిళ్ళతో శిక్షణగరపాలని నిర్ణయించబడింది. ఈ నమూనా రైఫిళ్ళను ఇప్పుడు భారీఎత్తున ఉత్పత్తి చేస్తున్నారు. ప్రమేణా వీటి సరఫరా తత్వరలో ఏటిస్థానంలో అసలు రైఫిళ్ళు ప్రవేశపెడతారు. సైనికవిద్యార్థులకు యూనిఫారముల సమస్యయి కూడా సమస్యఅయింది. ఈబాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడం ద్వారా యీ సమస్యకు పరిష్కరించబడుతుంది. అలాగే బూట్లకొరతను తీర్చడానికి కూడా చర్యలు తీసుకోవడమయింది.

పార్లమెంటు చట్టం మేరకు జాతీయ సైనిక విద్యార్థిదళం 15వ క్రతువు పర్యవసిస్తుంది. ఈపథకం ప్రాథమిక లక్ష్యం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలనూ, సిన్సియారిటీనీ, పరస్పర భావాన్నీ, పెంపొందించడం, సేవా ఆదర్శాలను జనింపచేయడమూను. దేశరక్షణ కృషిలో ఆసక్తి కలిగించి, సాయుధ దళాలకు రిజర్వు ఉద్యోగి దళాన్ని ఏర్పరచడం ఈ పథకం మరో ముఖ్యమైన లక్ష్యం.

ఈ పథకంపట్ల విద్యార్థులూ, వారి తలిదండ్రులూ, సంరక్షకులూగతంలో చూపిన ఆసక్తిని బట్టిచూస్తే, నిర్బంధ సైనిక శిక్షణ పథకానికి కూడా సర్వత్రా ప్రోత్సాహం లభించగలదని నిస్సందేహంగా చెప్పవచ్చును.

మెడికల్ సైన్సెస్ సంస్థకు మరో 2 లక్షల డాలర్లగ్రాంటు

- రాక్‌ఫెల్లర్ సంస్థ నిర్ణయం

న్యూయార్క్, ఆగస్టు 13

అఖిల భారత మెడికల్ సైన్సెస్ సంస్థకు గాను 2 లక్షల డాలర్ల గ్రాంటును రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ వారు నేడు ప్రకటించారు. ఈ ధనం 1966 మార్చివరకూ లభించుతూ ఉండగలదు.

ఈ గ్రాంటుతోపాటు 1958 నుండి మెడికల్ సైన్సెస్‌సంస్థకు రాక్‌ఫెల్లర్ సంస్థనుండి అందిన మొత్తం గ్రాంటు 10 లక్షల డాలర్లవుతున్నది. సంస్థ పాఠ్య ప్రణాళికలో అభివృద్ధిని తేవడానికి రాక్‌ఫెల్లర్ సంస్థకు చెందిన వైద్య నిపుణులు సంస్థతోపాటే ఉండి సలహాలిస్తున్నారు.

దేశ లో యితర వర్గాల ప్రజలు జాతీయ రక్షణ కృషి యితర రంగాలలోపాటు పడుతూవుంటే, యువజన వ్యవస్థ అయిన జాతీయసైనిక విద్యార్థి దళం దేశంలోని యువతను దేశరక్షణకు సమాయత్తపరుస్తోంది. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతోంది. రక్షణ శాఖకు ఆఫీసర్ల రిజర్వుదళాన్ని సమకూరుస్తోంది. దురాక్రమణను ప్రతిఘటించేందుకు అవసరమైన సుశిక్షిత నాయకత్వాన్ని సమకూరుస్తోంది. అదే జాతీయసైనికవిద్యార్థిదళ వాస్తవికోద్దేశం. నిర్బంధసైనిక శిక్షణ పథకము యీ లక్ష్యసిద్ధికి దోహదం చేయగలదని నా విశ్వాసం.

రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యార్థులలోని దృఢకాయులందరికీ నిర్బంధ సైనిక శిక్షణపథకాన్ని ఆగస్టు 14న ప్రారంభించే సందర్భంలో రాష్ట్రపతి డా॥ యస్. రాధాకృష్ణన్ ప్రధానమంత్రి" శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీక్రింది సందేశాలు పంపారు.

రాష్ట్రపతి సందేశం: విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యార్థులలోని దృఢకాయుల దరికీ జాతీయ సైనిక విద్యార్థి దళంలో సైనికశిక్షణ నిర్బంధము చేస్తున్నారని తెలిసి చాలసంతోషించాను. జాతి పటిష్ఠత చెందడానికి ఋజుప్రవర్తన, క్రమశిక్షణఅత్యవసరం మనదేశం ఈనాడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. అందువల్ల యువజనులలో దృఢకాయులయినవారు ఈ తరుణం ఎంతో అవసరం. ఈ పథకం విజయవంతం కావాలని ఆశిస్తున్నాను.

ప్రధానమంత్రి సందేశం: "ఈకొత్తపథకము అమలుతోజాతీయసైనికవిద్యార్థి దళానికి కొత్తదళ అందుకున్నది. నాతరమువారు ఎదుర్కొన్న సవాలు మన దేశముపై బ్రిటిష్ వారి పాలన. గాంధీజీ నాయకత్వం క్రింద అహింసాసిద్ధతిలో ఆ సవాలును విజయవంతముగా ఎదుర్కొన్నాము. నేటితరము వారు మరొక కొత్త సవాలును ఎదుర్కొంటున్నారు. అందుకు యువతీయువకులు సైనిక శిక్షణ పొందడము అవసరం. ఈ కార్యక్రమము విజయవంతము కావాలని కోరుతున్నాను."

రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

రాజ్యసభ సభ్యుడు శ్రీ సత్య చరణ్ మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 13

రాజ్యసభ సభ్యుడు శ్రీ సత్య చరణ్ ఈ సాయంత్రం గుండెపోటు వ్యాధి వల్ల అకస్మాత్తుగా మరణించారు. ఆయన మరణంపట్ల సంతాప సూచకంగా నేడు రాజ్యసభ వాయిదా వేయబడింది.

శ్రీ సత్యచరణ్ యు. పి లోని గోరఖ్‌పూర్‌లో 1907లో ఒక వ్యవసాయ కుటుంబమందు జన్మించారు. ఎ. ఐ. సి. సి. విదేశీ వ్యవహారాల విభాగం కార్యదర్శిగా, వెస్టిండీస్‌లో భారతకమిషనరుగాపనిచేశారు ఆయన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకార్యవర్గ సభ్యుడుకూడా, ఆయనకుభార్య ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నేడు రాజ్యసభ సమావేశం పారంభంకాగానే భారతీయ జనసంఘ అధ్యక్షుడు డా॥ రఘువీర్, పశ్చిమబెంగాల్ నుండి ఎన్నికయిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీపన్నాలాల్ సరోగి మృతికి సంతాప సూచకంగా నిమిషంపాటు మౌనం పాటించబడింది రాజ్యసభాధ్యక్షుడు డా॥ జాకిర్ హుస్సేన్ డా॥ రఘువీరకు శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 13

ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ అంతటా స్వాతంత్ర్య దినోత్సవాలు, అత్యంత ప్రగతిశీల దృష్ట్యా, సరాసరి జరుగుతాయి.

రాష్ట్రరాజధానిలో 1963 ఆగస్టు 15వతేదీన ఉదయం 9 గంటలకు పరేడు జరుగుతుంది. సికింద్రాబాదు పరేడు మైదానములోజరిగే ఈపరేడులో సైనిక, నావిక, వైమానికదళాల వారు, రాష్ట్రపోలీసులు, అగ్నిసేవాపరదళంవారు, ఎన్.సి.సి. విద్యార్థులు పాల్గొంటారు. ముఖ్యమంత్రి గౌరవవందనను స్వీకరించిన పిమ్మట సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

అన్ని జిల్లాల ముఖ్యపట్టణాలలోనూ, తాలూకాలు గౌరవవందనను సమర్పించారు. లాంఛనాలు జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తరువాత వందన స్వీకారం జరుగుతాయి.

రాష్ట్ర రాజధానిలో వలెనే జిల్లా ముఖ్యపట్టణాలలో కూడా ఉత్సవ కార్యక్రమాలు 1963 ఆగస్టు 15వ తేదీన ఉదయం 9 గంటలకు ఆరంభమవుతాయి. అన్ని విద్యాసంస్థలు, పారిశ్రామిక సంస్థలు, వ్యాపార సంస్థలలోనూ జాతీయ గీతాల బృంద గానం జరుగుతుంది.

విద్యార్థులు తలిదండ్రులు కలిసి కలెక్టరు గౌరవవందన స్వీకరించే పరేడు మైదానం వరకూ ఊరేగింపు జరుపుతారు.

ఇతరపట్టణాలు, గ్రామాల్లో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు. జాతీయ గీతాలు ఆలాపిస్తూ వీధులలో ఊరేగింపులు జరిపి స్థానిక కళాశాల, పాఠశాల, పంచాయతీ కార్యాలయంలోగాని లేదా మరేదైనాముఖ్య స్థలంలోగానీ గుమిగూడుతారు. అక్కడ సంస్థ అధిపతి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు తరువాత పసంగాలు, జాతీయ గీతాల బృంద గానం జరుగుతాయి.

ప్రభుత్వ భవనాలన్నింటిపై జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారు. ఆ రోజున జాతీయ పతాకం ఎగుర వేతపై నిర్బంధం వుండదు.

రాష్ట్ర రాజధానిలోనూ, ఇతర పట్టణాలలోనూ ప్రభుత్వ భవనాలకు దీపాలంకరణలు జరుగవు.

భారత దేశంలో మంగోలియా రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 13

శ్రీ సుమాదిన్ ఖ్వెసెన్‌డంబా భారతదేశంలో మంగోలియా రిపబ్లికు రాయబారిగా నియమితులయ్యారని విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న పత్రికా ప్రకటనలో తెలియజేసింది. శ్రీ సుమాదిన్ 1915 లో మంగోలియాలో జన్మించారు, రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేశారు. 1944 నుంచి 1956 వరకూ పార్టీసంస్థలలో పని చేశారు.

పిటిషన్ల కమిటీ సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 13

అమ్మకం పన్ను, బస్సు ఛార్జీల హెచ్చింపు విషయంలోశాసనశభ్యులు శ్రీ టి. విశ్వనాథం జులై 30వ తేదీన శాసన సభకు సమర్పించిన పిటిషన్లను పరిశీలించే నిమిత్తంపిటిషన్ల కమిటీ ఆగస్టు 16 తేదీన సాయంత్రం 4-30 గంటలకు హైదరాబాదు శాసన సభా భవనంలోని కమిటీ గదిలో సమావేశమవుతుంది.

ఆగస్టు 15 వ్యాపార వేళల మార్పు

స్వాతంత్ర్య దినోత్సవంనాడు మాంసం అన్ని ప్రాంచీలు ఉ॥ 9-0 గం. బదులు ఉ॥ 11 గం. తెరువబడునని మాంసాహార్లందరు గమనించగలరు.

ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్
(A. A)

నేటి రాత్రి
మహాకవి కాళిదాసుని "శకుంతల" నాటకంలో చిరస్మరణీయమైన నాలుగు శ్లోకాలు మీరు విన్నారా? లేకుంటే—
మంచిరోజుల కోసం "రఘు" ఆడిన అంతర్నాటకంలోని శ్రావ్యమైన నాలుగు పారడీ పద్యాలనైనా వినండి!
కౌసల్య ప్రొడక్షన్స్:
మంచి రోజులు వస్తాయి
నిర్మాత: ఎస్. భావనారాయణ
దర్శకత్వం: జి. విశ్వనాథం
సంగీతం: కోదండపాణి
తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, చదలవాడ, శ్రీరంజని (జూనియర్) రాజశ్రీ, సురభి బాలసరస్వతి.
సాగర్- హైదరాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్
నేడు 8 ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు లక్ష్మి- వరంగల్
—పూర్ణ పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 3-00 గంటలకు విడుదల
యుగ ప్రగతిలోను, సాంఘిక జీవితంలోను చరిత్ర సృష్టించిన శాశ్వత ప్రేమగాథ మీ ముందుకు వస్తున్నది.
సరస్వతీ పిక్చర్స్:
రాణీ సంయుక్త
దర్శకత్వం:- యోగానంద్.
తా. యం. జి. ఆర్. పద్మిని, రాగిణి, సంబియార్.
రాహత్ ముషీరాబాద్. రీగల్ హైదరాబాద్. ??? సికింద్రాబాద్.
ఆటలు: 3-0, 6-15, 9-30
—ఉషా ఫిల్మ్స్ విడుదల.

Edited Printed published by N. Narothan Reddy M A. for the Golkonda publications Ltd. at golkonda printing press Hyderabad A. p.